# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

సోమవారం 13 మార్చి 2023


## అందరి మదిలో రూపాయి డాక్టరే

### -యు.టి.ఎఫ్. మద్దతు కూడా రూపాయి డాక్టరు చామలకే

-ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు ఆయనవైపే

-గెలుపుకు బాట వేస్తున్న కరోనా విపత్కర పరిస్థితుల్లో ఆయన చేసిన సేవలు

**కడప మార్చి 12, ప్రభాతవార్త**

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న రూపా యి డాక్టరు చామల అనీల్ వెంకటప్రసాద్‌రెడ్డి విజయం ఖాయమని స్పష్ట మౌ తోంది. పశ్చిమ రాయలసీమలో ఏనోట విన్నా ఆయన సామాన్యులకు చేసిన సేవల గూర్చే చర్చించుకోవడం ఇందుకు బలాన్ని చేకూరుస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఆయనకే తమ ఓటని బహిరంగంగా చెబుతున్నారు. దీనికి తోడు యుటీఎఫ్ (ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్) మద్దతు సైతం డాక్టర్ చామలకే ఉండటంతో ఆయన గెలుపు నల్లేరు మీద నడకేనన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఎదిగినకొద్ది ఒదిగి ఉండాలని నమ్మే వ్యక్తిగా పేర్కొంటున్నారు. కొందరు డబ్బు, అధికార బలంతో ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని ఎవరెన్ని ఎత్తుగడులు వేసినా రూపాయి డాక్టరు చామల అలీల్ వెంకట ప్రసాద్‌రెడ్డి గెలుపును అడ్డుకోలేరని చెబుతున్నారు.

## ఎన్నికల విధులను నిష్పక్షపాతం నిర్వర్తించండి

### డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి



**రాజంపేట అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త**

నేడు జరిగే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల్లో పోలింగ్ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని రాజంపేట డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం ఎన్నికల విధులకు వెళ్లే సిఐలు, ఎస్ఐలు, ఎఎస్ఐలు ఇతర సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులు పోలింగ్‌కు వస్తారని, సాధారణ ఎన్నికల్లా ఉండదని, జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అక్రమాలకు పాల్పడితే అవకాశం ఇవ్వవద్దని సూచించారు. నిర్ధేశించిన విధులను ఎక్కడికక్కడ అంకిత భావంతో నిర్వర్తించాలని కోరారు. సమావేశంలో రాజంపేట అర్బన్, రూరల్ సిఐలు నరసింహారావు, పుల్లయ్య పాల్గొన్నారు.







## పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### ఎస్‌పి హర్షవర్ధన్



**రాయచోటి మార్చి 11, ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లాలో సోమవారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల దగ్గర కట్టుదిట్టమైన ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్దకు 923 మంది పోలీసులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఓటర్లు తమ ఓటు హక్కును హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు. జిల్లాలో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛా యుత పోలింగ్ జరిగేలా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో పోలింగ్ స్టేషన్లు - 81, పోలింగు లొకేషన్లు - 31, రూట్ మొబైళ్లు - 15, స్ట్రైకింగ్ ఫోర్స్ - 12, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ - 03 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ - 30 , ఎంసిసి బృందాలు- 30 , పికెట్స్ - 14 ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ సారథ్యంలో 01 అదనపు ఎస్పీ... డీఎస్పీలు-04, సి.ఐలు - 15 , ఎస్సైలు - 50, ఏఎస్సైలు/హెడ్ కానిస్టేబుళ్లు-185, కానిస్టేబుళ్లు-517, హోంగార్డులు-151, 01 ప్లేటూన్ ఎపిఎస్‌పి సిబ్బంది బందోబస్తులో వినియోగిస్తున్నారు. ఎన్నికల సందర్భ ముగా ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.




ఆగని భూ ఆక్రమణలు....2లో


## ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు

### జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా

- పోలింగ్ నిర్వహణలో సమస్యలు తలెత్తకూడదు
- ఓటర్లు తప్పక గుర్తింపు కార్డు కలిగి ఉండాలి





**రాయచోటి మార్చి 12, ప్రభాతవార్త**

ఈనెల 13న జరిగే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ తమిమ్ అన్సారీయ పిఓలు, ఏపీవో లకు సూచించారు. ఆదివారం రాయచోటి డివిజన్ కు సంబంధించి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ తమిమ్ అన్సారీయ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది కృషి చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ కు సంబంధించి మార్క్ డ్ పెన్, ఓటర్ల జాబితా, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, పిఓలు, ఏపీవోలు చెక్ లిస్టు ప్రకారం ఒకటికి రెండు సార్లు సరిచూసుకుని పోలింగ్ సామాగ్రి మొత్తం జాగ్రత్తగా తీసుకొని మీకు కేటాయించిన బస్సులలో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్లాలన్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ముస్తుందన్నారు. సాయంత్రం 4 గంటలలోపు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించాలన్నారు.

ఓటర్లకు ఓటర్ స్లిప్ తో పాటు తప్పకుండా ఏదో ఒక గుర్తింపు కార్డు ఉండాలన్నారు.ఓటింగ్ సమయంలో ఇతరులకు బ్యాలెట్ పేపర్ కనిపించకుండా ఏర్పాట్లు జరగాలని వెబ్ క్యాస్టింగ్ కెమెరాలు కూడా ఆ విధంగా అమర్చాలన్నారు. ఇతరులెవరూ 100 మీటర్ల మార్కింగ్ దాటి లోపలికి రాకుండా చూడాల్సి ఉంటుందన్నారు. ఈ ఎన్నికలను ప్రతి ఒక్కరు సీరియస్గా తీసుకొని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అన్నమయ్య జిల్లాలో మొత్తం 16 రూట్లలో 81 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో పట్టభద్ర ఓటర్లు 44432 మందికి 51 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు14909 మంది, పురుషులు29514 మంది ఇతరులు 9 మంది. ఉపాధ్యాయ ఓటర్లు3890 మందికి 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో మహిళలు1384 మంది, పురుషులు 2506 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. జిల్లాలో పట్టబదులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మహిళలు16293 మంది పురుషులు32020 మంది ఇతరులు 9 మంది మొత్తం 48,322 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

– ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

– జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**కడప క్రైం, మార్చి 12, ప్రభాతవార్త:**



జిల్లాలో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛా యుత పోలింగ్ జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. 13న జరగనున్న గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో తీసుకున్న భద్రతా ఏర్పాట్ల గురించి జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని 36 మండలాల్లో ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. 93 గ్రాడ్యుయేట్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, 38 టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు మొత్తం 131 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వ హించ డానికి పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేశామన్నారు. ముగ్గురు అడిషనల్ ఎస్పీలు, 8 మంది డీఎస్పీలు, 27 మంది ఇన్‌స్పెక్టర్లు, 73 మంది ఎస్సైలు, 1200 మందికి పైగా పోలీసు సిబ్బంది బందోబస్తుకు ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. 8 స్పెషల్ స్ట్రైరింగ్, ఫోర్స్, 21 స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ 21, ఫ్లయింగ్ స్క్వాడ్స్ 36, పికెట్లు 22, వీడియో సర్వేలైన్స్ 36, బ్యాలెట్ ఎస్కార్ట్‌కు 21 మొబబైల్ పార్టీలు, ఒక ప్లటూన్ ఏపీఎస్పీ బలగాలను వినియోగిస్తున్నామన్నారు. ప్రతి మండలంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైల యన్స్ టీమ్‌లను నియమించామన్నారు. జిల్లాలో 16 చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని తెలిపారు.

ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అభ్యర్థులు, రాజకీయ పక్షాల నాయకులు, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు. అభ్యర్థులు ఓటర్లు, ఏజెంట్లు, ఎన్నికల నియమావళిని (ఎంసీసీ), ఆర్ఓ అధికారి యొక్క ఉత్తర్వులు తప్పనిసరిగా పాటించాలన్నారు. పోలింగ్ నిర్వహించే అధికారులతో సహా ఎవరూ పోలింగ్ కేంద్రాల లోనికి నీరు ఇతర ద్రవ పదార్థాలను తీసుకెళ్లరాదన్నారు. ఓటర్లు, ఏజెంట్లు, అభ్యర్థులు, మొబైల్ ఫోన్స్, ఐపాడ్, ట్యాబ్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోనికి తీసుకెళ్లడానికి అనుమతించరన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో ఎవరూ గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు. ఎన్నికల సంద ర్భంగా ఎవరైనా రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపుకు పాల్పడడం చేయరాదన్నారు. ఎవరైనా పోలింగ్ బూతు లోపల ఫొటోలు, వీడియోలు తీసి ఎన్నికల నియమావళికి విరుద్ధంగా సోషల్ మీడియా ప్లాట్ ఫాం లలో పోస్ట్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు మూసివేయాలన్నారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా ఎన్నికల కమిషన్ వారికి స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

### అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ టెండర్లకు

## రాష్ట్రస్థాయి స్టాండింగ్ కమిటీ ఆమోదం

### ఇక గుత్తేదారు అగ్రిమెంటే ఆలస్యం

**రాజంపేట అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త**



చెయ్యేరునదిలో కాంక్రీట్‌డ్యాం నిర్మించనున్న ప్రదేశం ఇదే

బాహుదానదిపై నిర్మించతలపెట్టిన పునర్నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్లకు రాష్ట్రస్థాయి స్టాండింగ్ కమిటి ఆమోదం తెలిపింది. 3 రోజుల కిందట విజయవాడలో స్టేట్‌లెవల్ స్టాడింగ్ కమిటి బృందం భేటీ అయ్యింది. గత నెల 23న అన్నమయ్య ప్రాజెక్టు కాంక్రీట్‌డ్యామ్ టెండర్ల ప్రక్రియ పూర్తయిన విషయం తెలిసిందే. ఫైనాన్షియల్ బిడ్ తెరిచిన తర్వాత అంచనా వ్యయం కంటే 3.94 శాతానికి ప్రాజెక్టు టెండర్లు ఖరారు అయ్యాయి. దీంతో ప్రాజెక్టు అంచనా వ్యయం, ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 660.23 కోట్లు అయ్యింది. ఈ ప్రక్రియకు సంబంధించి నివేదికలను రాష్ట్రస్థాయి స్టాండింగ్ కమిటి ముందు పరిశీలనకు వచ్చాయి. జల వనరులశాఖ ఇంజనీరింగ్ చీఫ్, సిఓటి సిఇ, డిజైన్ సిఇ, కడప జిల్లా జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్‌లు, కమిటీ సభ్యులు టెండర్ల ప్రక్రియను పరిశీలించి పనులకు ఆమోదం తెలిపారు. నివేదికలను పరిశీలించిన అనంతరం గుత్తేదారు జల వనరుల శాఖతో అగ్రిమెంట్ చేసుకోవాల్సి ఉంది. అన్నయ్య ప్రాజెక్టు కాంక్రీట్ డ్యాం పనులు హైదరాబాదు రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెని కైవసం చేసుకొంది. అగ్రిమెంట్ అనంతరం వర్క్‌ఆర్డర్ జలవనరులశాఖ జారీ చేయనుంది. ఆ తర్వాతనే నిర్మాణ సంస్థ పనులు ప్రారంభించనుంది.

## కమలం వైపే పట్టబద్రుల చూపు

### ఎమ్మెల్సీఎన్నికల్లో పెరిగిన పోటాపోటీ

### అధికార, విపక్ష పార్టీల అభ్యర్థుల పరిశీలనలో గ్రాడ్యుయేట్లు


**కడప, మార్చి 12, ప్రభాతవార్త :**

శాసనమండలి పట్టభద్రుల పశ్చిమ రాయలసీమ నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్లు ఓటేసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. అదే క్రమంలో అభ్యర్థుల ఎంపిక విషయంలోనూ చాలా ఖరాకండిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం బీజేపీ, వైసీపీ, టిడిపి, పిడిఎఫ్ పార్టీలు పోటీలో ముందు వరుసలో ఉన్నాయి. అందులో బిజెపి అభ్యర్థి నగరూరు రాఘవేంద్ర ఒకింత ముందు వరుసలో ఉన్నాడని పట్టబద్రులు అంటున్నారు. అందుకు ప్రధాన కారణం సామాజిక మాధ్యమాలలో పట్టభద్రులకు వివరాలు అందించడంలో ఆయన సఫలం కావడమే. దీంతో చాలామంది పట్టబద్రులు ఆయన చేస్తున్న ప్రజాసేవను మెచ్చుకుంటున్నారు. దీంతో కమలానికి బలం పెరిగినట్లనన్న చర్చ జరుగుతోంది. ఓటర్లు తమ ఓటు ఎవరికి వేయాలి అనే విషయంలో చాలా పరిశీలనగా చూస్తున్నారు. అధికార వైసిపి ఓట్ బ్యాంక్ వైసీపీ వైపు ఉండగా ప్రతిపక్ష టిడిపి ఓట్ బ్యాంక్ ఆ పార్టీ అభ్యర్థి వైపే ఉంది. పిడిఎఫ్ అభ్యర్థికి వారి సంబంధిత పార్టీల ఓటర్లు ఆసక్తి చూపుతున్నారు. కాగా ఇక్కడ ప్రాధాన్యత క్రమం తీసుకుంటే జనరల్ ఓటర్లు పార్టీలకు అతీతమైన ఓటర్లు బిజెపి అభ్యర్థిని మెచ్చుకుంటున్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపికి వేస్తామని సాధారణ గ్రాడ్యుయేట్ ఓటర్ల చెప్పున్నారు. ఇదిలా ఉండగా అధికార ప్రతిపక్ష విపక్ష పార్టీల ఓటర్లు సైతం ద్వితీయ ప్రాధాన్యతను రాఘవేంద్రకే ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అంటున్నారు. అందుకు కారణం రాఘవేంద్ర ప్రధానంగా కేంద్రంలో అధికార పార్టీ ఆయన భాజపా ప్రతినిధి కావడమే. ఆయనను శాసనమండలిలో కూర్చోబెడితే రాష్ట్రంలో ఉన్న అవసరాలు, అవకతవకలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెలాతాయంటున్నారు. అంతేగాక కేంద్ర ప్రబుత్వం అందించే పథకాలు, నిధులు, బడ్జెట్ కేటాయింపు తదితర విషయాలలో కేంద్ర ప్రబుత్వాన్ని ఆయన ఒప్పించే అవకాశాలు ఉన్నాయని మరికొందరికి గ్రాడ్యుయేట్లు భావిస్తున్నారు. ప్రధానంగా విద్యారంగంపై ఆయనకున్న అవగాహనతో రాష్ట్రానికి విద్యాసంస్థలు తీసుకురావడంలో రాఘవేంద్ర ముందుంటారు అన్న చర్చ జరుగుతుంది. ఏది ఏమైనా ఎన్నికలలో ఓటు వేసే విషయంలో పట్టభద్రులు నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నారు. చాలామంది వేరు వేరు రకాలుగా ప్రలోభాలకు గురిచేసిన కూడా తమ ఓటు కచ్చితంగా సేవ చేసే అభ్యర్థికే వేయాలని భావనలో ఉన్నారు. ఈ క్రమంలో అన్ని పార్టీలు తమతమ సేవా దృక్పథాన్ని తమ బల బలాలను ఓటర్లకు వివరిస్తూ వచ్చారు. ఇందులో ఓటర్లు వారి వారి ఆలోచనను బట్టి ఓటు ప్రాధాన్యత క్రమాన్ని ఇవ్వనున్నారు. అయితే అభ్యర్థులందరూ ఎవరికివారు గెలుపు తమదే నన్న ధీమాలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో విజయలక్ష్మి ఎవర్ని పరిస్థితి ఉందో 16వ తేదీ తేలనంది

## పెద్దల సభకు ఎన్నికలు

### సెమీ ఫైనల్‌గా మారిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**కడప కార్పొరేషన్, మార్చి 12, ప్రభాతవార్త**



ఉపాధ్యాయ, పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేడు జరగనుంది. పోటీ చేస్తున్న అభ్యర్థులు అటు సోషల్ మీడియా ఇటు నేరుగా ఓటర్లను ఆకర్షించే విధంగా ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలకు సరిగ్గా ఏడాది ముందే జరిగే ఉపాధ్యాయ పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్స్‌గా మారాయి. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే ఏడాదిలో జరిగే సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు గీటురాయి అని చెప్పలేం. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు పార్టీలు పావులు కదుపుతున్నాయి. పరిమిత సంఖ్యలో ఎమ్మెల్సీ ఓటర్ల ఉన్నందున వారికి తాయిలాలు ఇచ్చేందుకు ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయనే ప్రచారం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో 3 గ్రాడ్యుయేట్, 2 టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల ప్రచారం శనివారం ముగిసింది. ప్రధాన పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. మొత్తం 5 ఎమ్మెల్సీ స్థానాలను దక్కించు కోవాలని అధికారపార్టీ ఉవ్విలూరుతుండగా, అటు విపక్షాలు ఆ స్థానాలను దక్కించుకునేందుకు జోరుగా ప్రచారం చేశాయి. ఎన్నికల నిర్వహణకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేశారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా, నిర్భయంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై పోలింగ్ విధులకు నియమించిన అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఓటర్లకు స్లిప్పులు పంపిణీ, సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలకు వెబ్ క్యాస్ట్ నిర్వహణ, పోలింగ్ సామాగ్రి పంపిణీ, ఎన్నికల అనంతరం బూతుల నుంచి స్ట్రాంగ్ రూముల వరకు రవాణా చేసేందుకు భద్రత, స్ట్రాంగ్ రూముల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు వంటివి సంబంధించిన అధికారుల యంత్రాంగం అన్ని ఏర్పాట్లును పూర్తిచేసింది. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసుల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

**బరిలో 51 మంది అభ్యర్థులు**

పట్టు భక్తుల ఎమ్మెల్సీ స్థానానికి 39 మంది బరిలో ఉండగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వారిలో 12 మంది ఉన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా జరిగే అవకాశం ఉంది. ఎం వి. రామచంద్రారెడ్డి, కత్తి నరసింహారెడ్డి, చామల వెంకటఅనిల్‌కుమార్ రెడ్డి, ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, బండ్లపల్లి మదన్ కుమార్ రెడ్డి, నారాయణరెడ్డి, నాగరాజు, ప్రవీణ్, పట్టుపోగుల పవన్ తదితరులు పనిలో ఉన్నారు. పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టిడిపి నుంచి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, వైసీపీ నుంచి వెన్నపూస రవీంద్రనాథ్ రెడ్డి, బిజెపి నుంచి రాఘవేంద్ర నగరూరులు బరిలో ఉన్నారు. అభ్యర్థులు గెలుపు కోసం ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు ఓటు వేయనుండడంతో వారిని వశపరచుకునే అన్నదానిపై అభ్యర్థులు దృష్టి పెట్టారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి లెఫ్ట్ పార్టీల మధ్య పొత్తు కుదిరింది. ఉపాధ్యాయ పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరిమిత సంఖ్యలో మాత్రమే ఓట్లు ఉన్నాయి. ఉమ్మడి కడప కర్నూలు అనంతపురం జిల్లాలో 3,51,700 పట్టుభద్రుల ఓట్లు ఉంటే ఉపాధ్యాయుల ఓట్లు 27,716 ఉన్నాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు వైయస్సార్ కడప జిల్లాలో 38 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 7161 మంది, పురుషులు 4390 మహిళలు 3071 మంది. కడప నియోజకవర్గంలో 3 కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ మొత్తం ఓటర్లు 2528 ఉన్నారు. పురుషులు 1321 మహిళలు 1207 ఓట్లు ఉన్నాయి. పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల వైఎస్ఆర్ కడప జిల్లాలో 93 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 81,317 మంది పురుషులు 52,245 మహిళలు 29,063 ఉన్నారు. కడప నియోజకవర్గంలో 23 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 18503 ఓటర్లు ఉన్నారు. సోమవారం ఉదయం 8 నుంచి 4 గంటల వరకూ పోలింగ్ జరగనుంది. 16న ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఆ వెంటనే ఫలితాలు విడుదల కానున్నాయి.

## గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణ నత్తనడక

### – రెవెన్యూ సిబ్బందితో తలలు పట్టుకుంటున్న రైతులు



**సిద్దవటం, మార్చి 12, ప్రభాతవార్త:**

మండలంలోని కనుమలోపల్లి పెద్దపల్లి గ్రామాల పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణలో భాగంగా గతంలోనే పేపర్ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. త్వరితగతిన భూసేకరణ చేసేందుకు గతంలో పని చేసిన జాయింట్ కలెక్టర్ గౌతమీ పలు దఫాలుగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతులతో చర్చలు జరిపి రైతులకు అందాల్సిన నష్టపరిహారాన్ని తెలియపరచడం జరిగింది. రైతుల వారీగా రైతులకు వచ్చే నష్టపరిహారాన్ని అవార్డు తయారు చేసి రైతుల ఖాతాలో గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణలో భాగంగా నష్టపరిహారం జమ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. కానీ నేటికీ భూ సేకరణ నత్తనడకన జరుగు తుండడం అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందది. పేపర్ (మిగతా IIవ పేజీలో)

# ఆగని భూ ఆక్రమణలు

## – తూతూ మంత్రంగా రెవెన్యూ చర్యలు

ఓబులవారిపల్లె, మార్చి 12, ప్రభాతవార్త:



గతంలో కొందరు భూ ఆక్రమణ దారులు చెరువులు, గుట్టలు, బంజరు బూములు ఆక్రమించడం ఆపైన రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం అందరికీ తెలిసిందే. అయితే గతంలోనూ ఈ మధ్య కాలంలో ప్రస్తుతం గుట్టలను సైతం గుల్ల చేస్తూ భూ ఆక్రమణ దారులు ఆగకుండా భూములను యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. రెవెన్యూ అధికారులకు తెలిసినా తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటూ బడాబాబులకు కొమ్ము కాస్తున్నారని గుసగుసలు మెండుగా వినిపిస్తున్నాయి. మండలంలోని పెద్దఓరంపాడు పంచాయతీలో మరియు గంగిరెడ్డిపల్లె తదితర పంచాయతీల్లో గుట్టలను సైతం గుల్ల చేసి వ్యవసాయ భూమిని చదును చేసి ఆక్రమణలు చేస్తున్నారని విమర్శలు లేకపోలేదు. గతంలో కూడా ఓ అధికార పార్టీ నాయకుడు పెద్దఓరంపాడు రెవెన్యూ పొలంలో పదుల సంఖ్యలో భూములను ఆక్రమించి సాగు చేస్తున్నారని సమాచారం కలెక్టరుకు ఇవ్వడంతో ఆయన ఆదేశాలతో గతంలో ఉన్న ఆర్డీవో కోదండరామిరెడ్డి ఆక్రమించిన భూములు పరిశీలించి కొంత మంది రైతులపై కొరఢా జుళిపించారు. ఈ మేరకు ఆ భూముల వివరాలు త్వరిత గతిన భూ సర్వే నిర్వహించి ఎవరి ఆధీనంలో ఎంత భూమి ఉంది, వాటి వివరాలు పంపించాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అయితే ఆయన బదిలీపై వెళ్లడంతో ఆ భూముల వివరాలు సబ్ కలెక్టర్‌కు నివేదికలు పంపినట్లు సమాచారం. ఏది ఏమైనా కొంత మంది అర్హులకు అందాల్సిన భూములు పేదల చేతుల్లోనుంచి పెద్దల చేతుల్లోకి మారాయనే ఆరోపణలు ఉన్నాయి. కొందరి వద్ద నుంచి దళితుల భూములు క్రయ విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా అధిక సంఖ్యలో భూ ఆక్రమణలకు పాల్పడిన బడా బాబులను విచారించి ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రవక్త జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

కమలాపురం, మార్చి 12, ప్రభాతవార్త:



ప్రతి ముస్లిం మహమ్మద్‌ప్రవక్త (సొ.అ) జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని హైదరాబాదు నుంచి వచ్చిన మౌలానా అహ్మదుల్లా నిసార్ ఖాస్మీ తెలిపారు. స్థానిక ముస్లిం కమ్యూనిటీ షాదీఖానాలో నిర్వహించిన తన్ జీముల్ మకాతిబ్ కమలాపురం కేజేరే ఎహ్ తిమామ్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ముస్లిం మహ్మద్ ప్రవక్త జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని జీవనం సాగించాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని తెలిపారు. చిన్నప్పటి నుంచి ముస్లింలను దీన్ గురించి తెలియజేయాలన్నారు. చాలా మంది పిల్లలు దీన్‌కు దూరంగా ఉంటున్నారని కమలాపురంలో మదరసాలు ఏర్పాటు చేసి దీన్ గురించి వివరించడం సంతోషంగా ఉందన్నారు. పిల్లలకు దైవం, గురువు గురించి వివరించారు. దైవసన్నిధికి చేరాలంటే వారు చేయాల్సిన పనుల గురించి తెలియజేయాలన్నారు. పిల్లలు రాత్రంతా జాగారం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. పాఠశాల విద్యతో పాటు పిల్లలకు దీన్‌కు సంబధించిన విద్యను కూడా అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అప్పుడే పిల్లలకు మంచి, చెడు తెలుస్తుందన్నారు. బద్వేలుకు చెందిన మౌలానా ముక్తి అబ్దుల్ హాదిసాహెబ్, అనంతపురానికి చెందిన ముఫ్తీ సైఫుల్లా, ముజాహిరి ప్రసంగించారు. అనంతరం సమావేశానికి వచ్చిన ప్రజలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని మదరసాల గురువులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్థల వివాదంలో ఇరువురి ఘర్షణ

రామాపురం, మార్చి 12ప్రభాతవార్త:

మండలంలోని రాచపల్లి పంచాయతీ బీదవాండ్లపల్లికి చెందిన గొళ్ళ భాస ్కర్‌నాయుడు అదే గ్రామానికి చెందిన గొళ్ల రాజగోపాల్ నాయుడులు స్థల వివాదంపై ఆదివారం ఇరువర్గాలు రాళ్లతో, కట్టెలతో దాడి చేసుకున్నారని ఈ దాడిలో పలువురికి గాయాలైనట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాచపల్లి పంచాయతీ బీదబాళ్లపల్లికి చెందిన గొళ్ల భాస్కర్ నాయుడు అదే గ్రామానికి చెందిన గోళ్ళ రాజగోపాల్‌నాయుడులు స్థల విషయంమై ఇరువర్గాల వారు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో గాయపడిన వారు లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఘర్షణకు సంబంధించిన వివరాలు తెలియవలసి ఉందని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదానం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 11, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని స్థానిక విజయేస్వరీ వృద్ధాశ్రమంలో డాక్టర్ మురికూటి సూర్య నారాయణరెడ్డి, గంగా లక్ష్మమ్మ దంప తులు ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురికూటి సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గత 21 సంవత్సరాలుగా అన్నదానం నిర్వహిస్తున్నామని, పేదల కడుపు నింపడము తమకు ఎంతో ఆనందాన్ని, సంతృప్తి నిచ్చిందని, రాబోవు రోజుల్లో కూడా మరిన్ని అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ...

(మొదటి పేజీ తరువాయి)

నోటిఫికేషన్ వెలువడి 20 నెలల కాలం జరిగిన రైతులకు భూసేకరణలో భాగంగా నష్టపరిహారం అందకపోవడంతో జాతీయ రహదారి 716 ఉన్నట్లా లేనట్లా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. జాతీయ రహదారి 716 పనులకు టెండరు ప్రక్రియ పూర్తి కావడం జరిగింది. అయిన భూసేకరణ మాత్రం నత్తనడకన నడుస్తున్నది. రైతుల భూములకు సంబంధించిన అన్ని ఆధారాలు అధికారులకు అందజేసినా కూడా భూ సేకరణ జరగకుండా ఉండడంతో రెవెన్యూ అధికారుల తీరుతో ంరైతులు తలలు పట్టుకుంటున్నారు. కొంత మంది రైతులు భూ సేకరణ జరిగే భూమిలో వచ్చే ఖరీఫ్ సీజన్లో పంటలు వేసేందుకు ముందస్తు సేద్యపు పనులు చేయాలా వద్దా అనే సంకోచంలో పడ్డారు. భూ సేకరణ ఎందుకు ఆలస్యం జరుగుతుందో జిల్లా అధికారులకే ఎరుక..

**భూములకు అన్ని ఆధారాలు ఉన్నా ఆలస్యం ఎందుకు**

గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలో భాగంగా భూసేకరణలో భాగంగా భూములు కోల్పోయే రైతులు భూములకు సంబంధించిన ఆధారాలు అన్ని ఇచ్చినా ఇంకా నష్టపరిహారం తమకు అందడం లేదని కొంత మంది రైతులు బహిరంగంగానే తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన భూసేకరణలో భాగంగా భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని జిల్లా అధికారులను రైతులు కోరుకుంటున్నారు.

# ఉచిత వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 11, ప్రభాతవార్త



బలిజ కులస్తుల కళ్యాణ మండపం నందు ఆదివారం ఏర్పాటు చేసిన జివిఆర్ ఉచిత బలిజ కుల వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ పరిధిలోని బలిజకుల సంఘీయులు పాల్గొని వివాహ పరిచయ వేదికలో వారి వారి పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అల్లం చంద్రశేఖర్ మాట్లాడుతూ మధ్య వర్తిత్వం లేకుండా ఈ పరిచయ వేదికను కులస్తుల ముందుకు తీసుకు వచ్చామని, ఈ వివాహ పరిచయ వేదికకు పెద్ద ఎత్తున స్పందన లభించి దాదాపు 200 మంది పేర్లు నమోదు చేయబడినవని, ఇప్పటికే దాదాపు 300కు పైగా వివాహాలు ఈ పరిచయ వేదిక ద్వారా జరిపించామని వివరించారు. కార్యక్రమంలో జివిఆర్ బలిజ సేవా సమితి అధ్యక్షుడు జీవీ రమణ, అల్లం చంద్రశేఖర్, బొలిశెట్టి రెడ్డి ప్రసన్న, ఆవుల శ్రీనివాసులు, మంచాల వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, జిపి వెంకటేశు, తదితర బలిజ కుల సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా చౌడేశ్వరీ ఉత్సవాలు

కడప వైద్యవిభాగం, మార్చి 12, ప్రభాతవార్త:



స్థానిక ఎర్రముక్కపల్లెలోని శ్రీ చౌడేశ్వరీ దేవస్థానం నందు అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా చౌడేశ్వరీదేవి ఉత్సవాలు ఘనంగా ఈనెల 9వ తేదీ నుంచి జరిగాయి. ప్రత్యేకంగా ఆదివారం 3 గంటలకు అమ్మవారికి బోనాలు సమర్పించారు. రాత్రి 8 గంటలకు అగ్నిగుండం పూజ, 9 గంటలకు చౌడేశ్వరీ దేవి జ్యోతి ప్రజ్వలనతో జ్యోతులతో అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ముందుగా ఉదయం 7 గంటలకు గంగమ్మ అమ్మవారికి బోనాలు, ఉదయం 10 గంటలకు బిందె సేవ జరిగాయి. ఈనెల 9 నుంచి అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు, అలంకారాలు, గంగమ్మ వారికి చల్ల కార్యక్రమాలు జరిగాయి. ఈనెల 10న చౌడేశ్వరీ దేవికి 108 మంది ముత్తైదువులతో జలాభిషేకం, పంచామృతాభిషేకం జరిగాయి. సాయంత్రం చౌడేశ్వరీదేవికి గాజుల అలంకరణ, సర్వదర్శనం, తీర్థ ప్రసాద వినియోగం చేశారు. 11న ప్రత్యేక అలంకారం, సర్వదర్శన కార్యక్రమాలు జరిగాయి. సోమవారం ఉదయం 7 గంటలకు జ్యోతు లతో అగ్నిగుండ ప్రవేశం, అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఈ సందర్భంగా లయ కమిటీ అధ్యక్షులు కల్యా సుధాకర్ మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 22వ తేదీ అమ్మవారికి అగ్నిగుండ జ్యోతి మహోత్సవాలు వార్షికోత్సవంలో జరుగు ప్రత్యేక అర్చన, అభిషేకములతో వారి గోత్ర నామ దేయంతో పూజలు చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేక పూజలు చేసుకోవడానికి భక్తులు రూ.316 చెల్లించి ఆలయ అర్చకుల వద్ద రసీదు పొందాలని ఆయన తెలిపారు. పై పూజా కార్యాక్రమంలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి గాజులు, తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

## గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తులసమ్మ

కమలాపురం, మార్చి 12, ప్రభాతవార్త:



విద్యార్థినిలంతా క్రమశిక్షణతో చదివి అత్య ధిక మార్కులు సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని గురుకుల పాఠశాల ప్రిన్సి పల్ తులసమ్మ సూచించారు. మండలంలోని డా.బీఆర్ అంబేద్కర్ గురుకులం (బాలికల) పాఠశాలలో ఆదివారం కన్న వారి దీవెన కార్యక్రమా న్ని నిర్వహించారు. పదో తరగతి, ఇంటర్ విద్యా ర్థులు, తల్లిదండ్రులకు అందరికీ సంచార మివ్వ డంతో పబ్లిక్ పరీక్షలకు వెళ్లే విద్యార్థుల తల్లి దండ్రులు అందరూ ఒక్కసారిగా గురుకులం రావడంతో ఇక్కడంతా సందడి వాతావరణం నెలకొంది. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, పీఈటీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతి చెందిన గొర్రెల నష్టపరిహారం చెల్లించాలి

## ఏపీ రైతు సంఘం, ఏఐటీయూసీ

చిన్నమండెం మార్చి 11, ప్రభాతవార్త



మండలంలోని చిన్నర్సుపల్లి గ్రామంలో గత 10 రోజులుగా రాత్రి పూట గొర్రెల మంద మీద కుక్కలు దాడి చేసి గొర్రెలను చంపుతున్నాయని చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని, గొర్రెల పెంపకం దారుల కుటుంబాలను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఆ మేరకు ఆదివారం చిన్నర్సుపల్లిలో గొర్రెల పెంపకం దారులతో ఏపీ రైతు సంఘం, ఏఐటీయూసీ నాయకులు కలిసి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాలుగా గొర్రెల పెంపకం వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని గత పది రోజులుగా చిన్నర్సుపల్లిలో గొర్రెల మందిపై రాత్రి పూట కుక్కల గుంపు వచ్చి దాడి చేసి గాయపరిచి చంపేస్తున్నా పంచాయతీ అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. శనివారం రాత్రి రమణ అనే గొర్రెల పెంపకం దారుని దొడ్డిలో కుక్కల గుంపు చొరబడి 13 గొర్రెలను చంపేయడం కారనంగా దాదాపు 1,50,000 వరకు నష్టం జరిగిందని, ఇంకా అనేక మంది మందలో కుక్కలు పడి గొర్రలను చంపే స్తున్నాయని తక్షణమే పంచాయతీ అధికారులు కుక్కలను పట్టుకొని గొర్రెలు కుక్కల దాడికి గురి కాకుండా చర్యలు చేపట్టాలని, గొర్రెల పెంపకం దారులను ఆదుకోవాలని కోరారు. ఈ విషయమై గొర్రెల పెంపకం దారులతో కలెక్టర్‌ను కలుస్తా మని తెలిపారు. కార్యక్రమంలో సి.రమణ నాగముణి పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

మైదుకూరు మార్చి 12, ప్రభాతవార్త



మైదుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో నేడు నిర్వహించే టీచర్ల మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తయ్యాయని మైదుకూరు ఎమ్మార్వో అనురాధ తెలిపారు. ఆదివారం సాయంత్రం పోలింగ్ బూతులను పరిశీలించిన ఆమె మాట్లాడుతూ జడ్పీహెచ్ హైస్కూల్లో మొత్తం 2,933 గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓట్లు ఉన్నాయని. 294 టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్లు ఉన్నాయని అన్నారు. ఇందుకుగాను మొత్తం ఐదు పోలింగ్ బూతులు ఏర్పాటు చేశామని అందులో 4 గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కి గాను, టీచర్స్ ఎమ్మెల్సీగాను ఏర్పాటు చేశామన్నారు.

# వింత జబ్బుతో చనిపోతున్న పందులు

కమలాపురం, మార్చి 12, ప్రభాతవార్త:



కమలాపురం పట్టణంలో ఎక్కడ చూసినా పందులు, కోతులు, కుక్కలు, విచ్చలవిడిగా తిరుగుతూ రోజు రోజుకు పెరుగుతున్నాయి. కాలనీల్లో సందు గొందుల్లో ఇళ్ల మధ్యలో, కాలువల్లో, రోడ్లపై ఉన్న మురికి నీటిలో పందులు స్వైరవిహారం చేస్తూ అనారోగ్యంతో చచ్చి పోతున్న పందులను పంచాయతీ సిబ్బంది రోజుకు సుమారు 30 నుంచి 40 పందుల మృతదేహాలను గుర్తిస్తూ తొలగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా పట్టించుకోని నగర కమిషనర్ పలుమార్లు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పందుల పెంపకం దారులకు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించి పందులను బహిష్కరించాలని కమిషనర్, సిబ్బందిని పలు మార్లు ప్రజల ముందే హెచ్చరించినా ఫలితం శూన్యం. ఈ పందులకు వచ్చిన వ్యాధి అంతుచిక్కక పోవడంతో వాటి నుంచి తమకు ఎక్కడ ఏ జబ్బు వస్తుందో అని ప్రజలు హడలిపోతున్నారు. ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు పందులను పట్టి పెంపకందారులను హెచ్చరించాలని కోరుతున్నారు.

# జనం కోసమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపన

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు మార్చి 12, ప్రభాతవార్త



గత 12 ఏళ్ళ క్రితం వైయస్ జగన్మోహన్ రెడ్డి జనం కోసమే జనం గుండెల్లో నిలిచేలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ కాంగ్రెస్ పార్టీ జెండాను పార్టీ శ్రేణుల మధ్య ఆవిష్కరించారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి 8 ఏళ్ల ప్రతిపక్ష స్థానంలో ప్రజా సమస్యలపై పోరాటం చేశామన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసిన ఫలితమే రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్ సారథ్యంలో అధికారం చేపట్టిందన్నారు. నాలుగు ఏళ్లుగా ప్రజా సంక్షేమం అభివృద్ధి దిశగా పాలన కొనసాగిస్తున్నామన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో పేదరికమే ప్రామాణికంగా రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మేలు చేసేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేలా వ్యవహరించాలని కోరారు ఊపిరి ఉన్నంతవరకు జగన్ మెచ్చే విధంగా జనం కోసమే పని చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాష్ట్ర పద్మశాలీయ కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి రాష్ట్ర వైసిపి అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కౌన్సిలర్ వరికుటి ఓబులరెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు బండారు సూర్యనారాయణ వైసీపీ నాయకులు కంభం వెంకటేశ్వర్లు రాగా నరసింహారావు పాలగిరి ఖాజా మరియు మహిళా వైసీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దంత వైద్యుల అవగాహన సదస్సు

కడప ఏడురోడ్లు, మార్చి 12, ప్రభాతవార్త:




నగరంలోని మానసా ఇన్ బ్యాంకెట్ హాల్‌లో ఆదివారం డెంటల్ డే వారోత్సవాలను పురస్కరించుకొని (సీ, డీ, ఈ) దంతాల అవగాహన సదస్సును డెంటల్ సర్జన్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా.షేక్ నజీముద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బెంగళూరు నుంచి వచ్చిన దంత వైద్యులు డా.నవీన్ పిళ్లై, డా.సమర్‌శెట్టి, డా.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ మానవుని శరీరంలో దంతాలు ముఖ్యమైనవని, చిన్ననాటి నుంచే దంతాలను పరిశుభ్రం చేసి దంతాలను కాపాడుకోవాలని తెలిపారు. ప్రత్యేకంగా బెంగళూరు నుంచి నారాయణ హెల్త్ సిటీ తరుపున దంతాల గురించి అవగాహన సదస్సుకు విచ్చేసినందుకు వారికి రాష్ట్ర అధ్యక్షుడు డా.షేక్ నజీముద్దీన్ అభినం దనలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు డా.షేక్ నజుముద్దీన్ ను సీనియర్ దంత వైద్యులు కలిసి సన్మానించి అభినందించారు. అనంతరం బెంగళూరు నుంచి వచ్చిన వైద్యులను కూడా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రముఖ దంత వైద్యులు సంధ్య, సూర్యప్రకాష్, మహీర్ షేద్, లక్ష్మీ పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావమే చరిత్ర

## – ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం, మార్చి 12, ప్రభాతవార్త:



యువజనశ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, యువ నాయకులు నరేన్ రామాంజులరెడ్డి, కమలాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయ ఆవరణలో పార్టీ జెండా ఎగురవేసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి, సీఎం జగన్‌కు కార్యకర్తలే వెన్నముక అని పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటి నుంచి ప్రతి కార్యకర్త ఎంతో ఓపికగా క్రమశిక్షణ తో పార్టీని అంటిపెట్టుకొని ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు. కార్య క్రమంలో యువనాయకులు రామాను జులరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 36వ డివిజన్‌లో నీటి ఎద్దడి

కడప ఏడురోడ్లు, మార్చి 12, ప్రభాతవార్త:


నగర పరిధిలోని 36వ డివిజన్ కట్టకింద హరిజనవాడ శ్రీహనుమాన్ దేవస్థానం పక్క గల్లీలో నీటి ఎద్దడి ఏర్పడింది. మూడు రోజులకొకసారి కూడా నీరు సక్రమంగా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఎండా కాలం తొలి దశలోనే పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో ఎలా ఉంటుందో అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దుస్థితి ఎందుకు ఏర్పడుతుందో అర్థం కాని ప్రశ్నలా మారింది. అసలు, మూడు రోజులకు కూడా సక్రమంగా నీరు సరఫరా కాపోతే ఎంత కష్టమో సంబంధిత అధికారులు తెలుసుకోవాలి. గతంలో ఫిట్టర్ వారానికోసారైనా గల్లీలో తిరిగి నీటి సరఫరా గురించి తెలుసుకునే వారు. ప్రస్తుతం అధికారులు ఎంత మంది ఉన్నా పట్టించుకునే వారే కరవయ్యారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ దృష్టి సారించి నీటి సమస్యను పరిష్కరిం చాలని ప్రజలు కోరుతున్నారు.

# కడప నియోజకవర్గంలోని ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు

కడప కార్పొరేషన్, మార్చి 12, ప్రభాతవార్త:

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేడు జరగనుంది. కడప నియోజకవర్గానికి సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మొత్తం ఓట్లు 2528 ఉన్నాయి. పురుషులు 1321, మహిళలు 1207 ఓటర్లు ఉన్నారు. కడప జిల్లా పరిషత్ కాంపౌండ్‌లోని డీపీఆర్సీ భవన్ ఈస్ట్ సైడ్ రూంలో 3 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. బూతు 16లో మొత్తం 768 ఓట్లు గాను పురుషులు 370 మహిళలు 378 ఓట్లు ఉన్నాయి. బూతు 17లో 1037 ఓట్లకు గాను పురుషులు 568 మహిళలు 469 ఉన్నాయి. బూతు 18లో మొత్తం ఓట్లు 723 గాను పురుషులు 383, మహిళలు 340 ఓట్లు ఉన్నాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కడప నియోజకవర్గం ఓట్లు మొత్తం 18503 ఓట్లు ఉన్నాయి. పురుషులు 10891, మహిళలు 7610 ఓట్లు ఉన్నాయి. మొత్తం 23 కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేవారు.

# వరుస గుండెపోట్లకు కారణం?



ఉన్నట్టుండి కుప్పకూలిపోవడం, ఆరోగ్యంగా ఉన్న మనిషి హఠాత్తుగా చని పోవడం, ఆడుతూ పాడుతూ సరదాగా ఉన్న మనిషి సడన్‌గా కన్ను మూయడం.. ఇలాంటివి ఇటీవల కాలంలో వరుసగా వెలుగులోకి వస్తున్న సంఘ టనలు. వీటన్నిటికీ కామన్ కారణం కనిపెట్టడం ఎవరి వల్లా కావట్లేదు. యువకులు చనిపోతు న్నారు, టీనేజర్లకు గుండెపోటు వస్తోంది, ఆరోగ్యంగా ఉన్నవారు కార్డియాక్ అరెస్ట్‌తో హఠాత్తుగా మరణిస్తున్నారు. అలవాట్లు, ఆహార నియమాలు, జెనెటిక్ ప్రాబ్లమ్స్.. ఇలా ఏ ఒక్కరిలోనూ కామన్ రీజన్స్ మాత్రం లేవు. అయితే దీని వెనక ఉప్పు అనే కామన్ పాయింట్ ఉంది అంటోంది ప్రపంచ ఆరోగ్య సంస్థ. ఉప్పు వాడకం పెరగడం వల్ల వచ్చిన దుష్పరిణామం ఇది అంటూ ఓ నివేదిక విడుదల చేసింది. ఆ కూరలో ఉప్పు లేదు, ఈ కూరలో ఉప్పు తక్కువైంది అంటూ వంకలు పెట్టేవారు నిజ జీవితంలో మనకు చాలామందే తారసపడుతుంటారు. అలాంటి వారు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తోంది ప్రపంచ ఆరోగ్య సంస్థ . ఉప్పు తక్కు వైంది అనే కారణంతో ఇంకాస్త అదనంగా కలుపుకుని తిన్నారంటే మీకు గుండె ముప్పు పెరిగినట్టే. ఉప్పు, కారం తక్కువగా ఉన్నా సర్దుకుపోయేవారికి ఎలాంటి సమస్యలు ఉండవు.

**ప్రాణం తీస్తున్న సోడియం...**

వంటల్లో మనం వాడే ఉప్పు సోడియం క్లోరైడ్. ఇందులో ఉండే సోడియం మోతాదు శరీరంలో పెరిగితే అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇది అందరికీ తెలిసిన విషయమే. అయితే ఆ మోతాదు ఎంత అనేదాని దగ్గరే అసలు సమస్య. మనం తినే ఆహార పదార్థాలతో ఏదో ఒక రూపంలో సోడియం మన శరీరంలోకి వెళ్తుంది.

అయితే ఇటీవల కాలంలో జంక్ ఫుడ్, ప్యాకేజ్డ్ ఫుడ్ వల్ల ఈ సోడియం మరింత ఎక్కువ మోతాదులో శరీరంలోకి వెళ్తోంది. దీనివల్ల సమస్యలు పెరిగి పోతున్నాయి. వీటికి అదనంగా మనం రోజువారీ వంటల్లో వేసే ఉప్పు మరింత ముప్పుగా మారుతోంది. సోడియం మోతాదు పెరిగితే గుండె సమస్యలు వస్తాయని చాన్నాళ్లుగా ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. ఇప్పుడు వరుస మరణాల నేపథ్యంలో మరోసారి ఆ నివేదిక బయటపెట్టింది. ఈ విషయాన్ని ప్రపంచ దేశాలు తీవ్రంగా పరిగణించడ? లేదని ఆవేదన వ్యక్తం చేసింది. 2025 నాటికి ప్రపం చంలో సోడియం వినియోగాన్ని తగ్గించాలని లక్ష్యం పెట్టుకున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరించింది. అయితే కేవలం 9 దేశాలు మాత్రమే సోడియం వాడకాన్ని తగ్గించాయని పేర్కొంది. ఉప్పు ఎక్కువగా తీసుకుంటే, ఊబకాయం, ఎముకలు గుల్లబారడం, గ్యాస్ట్రిక్ సమస్యలు, కిడ్నీ వ్యాధులు కూడా వస్తాయి. గుండెపోటు అనే అతి పెద్ద ప్రమాదం ఉండనే ఉంది. ఇప్పటికిప్పుడు ఉప్పు వాడకం తగ్గిస్తే 2030 నాటికి 70 లక్షల మంది ఆరోగ్యాన్ని కాపాడవచ్చుని నివేదిక తెలిపింది.

**ఎంత తినాలి? ఎంత తింటున్నాం?**

రోజుకి సగటున ప్రతి మనిషి 5 గ్రాముల ఉప్పు మాత్రమే తీసుకోవాలనేది ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన. కానీ ప్రపంచంలో సగటున ప్రతి మనిషి రోజుకి 10.8 గ్రాముల ఉప్పు తీసుకుంటున్నారనేది వాస్తవం. అవసరానికి మించి అది కూడా రెట్టింపు కంటే ఎక్కువగా ఉప్పు తీసుకుంటున్న మనం అనారోగ్యాలకు బలి కాకుండా ఎలా ఉండగలం. అందుకే ఉప్పు మానండోయ్ బాబు ముప్పు తప్పించుకోండోయ్ అంటోంది ప్రపంచ ఆరోగ్య సంస్థ.

## బాలికలకు ఆత్మరక్షణ శిక్షణను కరాటే మాస్టర్లకు అప్పగించండి

గ్రాండ్ మాస్టర్లు ఏఆర్.సురేష్, ఇస్మాయిల్

మదనపల్లె, మార్చి 12 ప్రభాతవార్త :



ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో 6నుంచి 10వ తరగతి వరకు చదివే బాలికలకు ఆత్మరక్షణ విద్యాశిక్షణ అనే పేరుతో కరాటేను నేర్పించాలని నిర్ణయం తీసుకొంది. దీనిపై ఆదివారం పట్టణంలోని కరాటే క్లబ్‌లో గ్రాండ్ మాస్టర్ ఇస్మాయిల్ ఆధ్వర్యంన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్లు ఇస్మాయిల్, ఏఆర్. సురేష్‌లు మాట్లాడుతూ బాలికలకు ఆత్మరక్షణ శిక్షణను మూడు నెలలు పాటు గతంలో ఇప్పించేదని ఇటీవల 15రోజుల్లో విద్యార్థులు ఇస్తున్నారని తక్కువ వ్యవధిలో విద్యార్థులు ఏమి ఏర్చుకోగలరని వ్యక్తపరిచారు. ఏఆర్ సురేష్ మాట్లాడుతూ 15రోజులు కరాటే తర్ఫీదు ఇవ్వడానికి ఎటువంటి అనుబవం లేని సంస్థలకు అప్పగించడాన్ని తప్పు పట్టారు. ఇటీవల కరాటే మాస్టర్లకు నేరుగా రూ.14వేలు ప్రభుత్వ ఇచ్చేదని కరోనా సమయంలో ఉచితంగా విద్యార్థులకు కరాటేపై శిక్షణ ఇచ్చామని ఈ సమయంలో ఇవ్వలేక కరాటే మాస్టర్లకు ఉపాధి కరువై రోడ్డుపాలవుతున్నారని ఆవేదన చెందారు. మూడునెలలు శిక్షణ బాలికలకు ఇస్తామని నేరుగా ఆత్మరక్షణ విద్యను మాస్టర్లకు నేరుగా అందించాలని కోరారు. సమావేశంలో సీనియర్ కరాటే మాస్టర్లు ఎస్.రమణ, బి.శ్రీనివాసులు ఎస్.ఖాదర్‌బాషా, మురళి, నరసింహులు శ్రీనివాసులు, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బందోబస్తు విధులను భాధ్యతగా నిర్వర్తించాలి

సిఐ మురళీక్రిష్ణ

మదనపల్లెక్రైం, మార్చి 12 ప్రభాతవార్త:



శాసనమండలి ఎన్నికల బందోబస్తు విధులను భాధ్యతగా నిర్వర్తించాలని మదనపల్లె రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ పేర్కొన్నారు. జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పి కేశప్ప పర్యవేక్షణలో పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ తెలిపారు. పోలింగ్ కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించరాదని, ఎలాంటి ప్రైవేటు వాహనాలను, పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా పోలింగ్‌కేంద్రంలోకి సిబ్బంది ఎవరూ వెళ్ళరాదని ఆయన సూచించారు. ఎన్నికల విదులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎన్నికల నియమావళికి సంబంధించినటువంటి ఎస్పి తెలిపిన అంశాలన్నీ సిబ్బందికి వివరించారు. పోలీస్ సిబ్బంది రాత్రిపూట పోలింగ్ కేంద్రాల వద్ద బస చేయాలని ఎన్నికల బందోబస్తు విదులలో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణాపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

## ప్రజాసేవకే అంకితం

నిమ్మనపల్లె, మార్చి 12 ప్రభాతవార్త:

ప్రజలందరికి అందుబాటులో ఉండి ప్రజాసేవకే అంకితమవుతానని నూతనంగా ఎంపికైన గ్రామ సచివాలయ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. అన్నమయ్యజిల్లా నిమ్మనపల్లె మండలం వైఎస్ఆర్ పార్టీ తమ సేవలను గుర్తించి ఎంపిక చేసిన ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు, మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ మీద ఎంతోనమ్మకంతో పదవి ఇప్పించిన మండల వాసులకు, పార్టీని మరోసారి అధికారంలోకితెచ్చి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సిఎం చేసేందుకు కృషిచేస్తానని తెలిపారు.

## సన్నజాజి...గుండుమల్లెలు భలే సువాసన

పూలతోటల్లో రైతులు బిజి

రామసముద్రం, మార్చి 12 ప్రభాతవార్త :



సన్న జాజి మల్లెలు పూసే సీజన్ వచ్చేసింది. రైతులు తోట పనులలో బిజి అయ్యారు. ఇప్పటికే పూలు ప్రారంభమయ్యాయి. పూల సీజన్ మొదలు అయిందంటే కూలీలకు దాదాపు ఎనిమిది నెలలు ఉపాది లభించినట్లే. రామసముద్రం పరిసరాలలో సన్నమల్లెలసాగును, గుండెమల్లెలు, బంతిపూలు విస్తారంగా పండిస్తారు. సన్నమల్లెల సీజన్ ఫిబ్రవరి నెల ఆఖరు నుంచి అక్టోబరు, నవంబరు నెలలు వరకు పూల సీజన్ సాగుతుంది. దీంతో కూలీలకు ఎనిమిది నెలల పాటు ఉపాది లభిస్తుంది. రామసముద్రం మండలంలోని పరిసర ప్రాంతాలలోనే కాక తిరుమలరెడ్డిపల్లె, చెంబకూరు, మదనపల్లెనుంచి రామసముద్రం రోడ్డు వంటి ప్రాంతాల్లో కూడా పూల సాగును విస్తారంగా పండిస్తారు. జిల్లాలోనే పూలసాగులో కుప్పంకు ప్రాదాన్యత సంతరించుకొంది. తరువాత స్థానం రామసముద్రం, చెంబకూరు మండలంలో పూల తోటలపై రైతులు ఎక్కువ మక్కువ చూపుతారు. సన్నమల్లెల తోటలతో పాటు కనకాంబరం, బంతి పూలు, చామంతి, కాగడాలు, రోజాలు, లిల్లీతోటలను పండిస్తారు. వీటిని మదనపల్లి, బెంగుళూరు, కడప, ప్రొద్దుటూరు, మద్రాసు, నెల్లూరు, కావలి, విజయవాడ, హైదరాబాదు, రాజమండ్రి తదితర పెద్దపెద్ద పట్టణాలకు ఎగుమతి చేస్తారు.

## పుష్పవాహనంపై వేంకటేశ్వరుడు

రామసముద్రం, మార్చి 12 ప్రభాతవార్త:



మండలంలోని చెంబకూరు పంచాయితీలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం పుష్పవాహనంపై శ్రీ వేకంటేశ్వరస్వామి ఊరేగించారు. ఈ ఊరేగింపు కార్యక్రమం మంగల వాయిద్యాలతో, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కోదండరాముల సంఘ వారిచే నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహకులు, భక్తాదులు, పాల్గొన్నారు.

## పీలేరు ఘనంగా వైఎస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

పీలేరు, మార్చి 12 ప్రభాతవార్తః



వైఎస్సార్ పార్టీ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తిచేసుకుని 13 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా స్థానిక నాయకులు కార్యకర్తలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి జెండావిష్కరించారు. అనంతరం కేకు కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలికిరిలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

కలికిరి, మార్చి 12 ప్రభాతవార్తః

వైఎస్సార్ పార్టీ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తై 13 సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా స్తానిక ఇందిరమ్మ కాలనీలో శ్రీవేంపల్లె అబ్దుల్ ఖాదర్ బాషా ఆద్వర్యంలో కేకు కట్‌ఛేసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వైసీపీ మండల కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు చీనేపల్లెల్ల రత్నశేఖర్‌రెడ్డి, చదివే సతీష్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీఆఘామోద్దీన్, రెడ్డివారివెంకటరెడ్డి, మహల్ సర్పంచి రియాజ్, 10వ వార్డు సభ్యులు విశ్వనాథ్, బావాజీ, మండల సచివాలయ కన్వీనర్ రెడ్డెప్ప, స్తానిక ప్రజలు పాల్గొని 2024లో వైఎస్సారసీపీ ప్రభంజనం సష్టించాలని జగన్‌మోహన్‌రెడ్డిగారిని 2వ సారి సీఎం చేయాలని హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## ఘనంగా వైఎస్సార్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం

కేవి.పల్లె మార్చి 12 ప్రభాతవార్తః



వైఎస్సార్ పార్టీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మండల కేంద్రంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించి అనంతరం కేకు కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈకార క్రమంలో మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి ఆద్వ ర్యంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, జడ్పీటీసీ గజ్జ ల శ్రుతి, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాజీ జడ్పీటీసీ జయరామచంద్రయ్య,సర్పంచి రత్నాకర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సైఫుల్లాఖాన్, మండల మైనారిటీ నాయకులు ఖాదర్‌బాషా, పీలేరు నియోజకవర్గం సోషల్‌మీడియా కన్వీనర్ రవికుమార్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, ఎల్లారెడ్డి మల్లికార్జున, శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి సురేం ద్రనాథరెడ్డి తదితరులు

## పేదల కోసమే పుట్టిన పార్టీ వైసీపీ

వాల్మీకిపురం, మార్చి 12 ప్రభాతవార్తః



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో 12 ఏళ్ల క్రితం పేదల కసోం పుట్టిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని లోకసభ ప్యానల్ స్పీకర్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు, వాల్మీకిపురంలో ఆదివారం జరిగిన వైసీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రంలో వారు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ యువత శ్రామికులు, రైతుల, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు పేద వర్గాల సంక్షేమం వైసీపీతోనే సాధ్యమన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన ఆదర్శవంతమైన పరిపాలనా విధానాలతో పరిపాలనలో సంక్షేమ విప్లవాన్ని తీసుకువచ్చారని, అవినీతిని, దళారుల దందాలను అంతం చేసి సుపరిపాలన అందిస్తున్నారని చెప్పారు. తండ్రి దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాటలో పయనిస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని అభివద్ది పథంలో ముందుకు నడిపిస్తున్నారని, విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ఇందుకు నిదర్శనం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా ప్రతి పేదకుటుంబానికి సంక్షేమ పథకాలు ద్వారా లబ్ది చేకూరుతోందని, విద్యవైద్య రంగాలు ఎంతో పురోభివద్దిని సాధించాయని గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్, క్లినిక్ తదితర సౌకర్యాలను క్షేత్రస్థాయిలో అందుబాటులోకి తెచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈకార్య క్రమంలో ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ చింతల శివానందరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ నీళ్ళ భాస్కర్, సర్పంచిలు గంగులమ్మ, ముని భాస్కర్, ఉప సర్పంచి కేశవరెడ్డి, మైనారిటీ నాయకులు అబ్దుల్ కలీమ్, నాయకులు శ్రీధర్‌రాయల్, మధన్‌మోహన్‌రెడ్డి, రవి,రవిచంద్రారెడ్డి, మహబూబ్‌బాషా, సైఫుల్లా, రాయుడు, కువైట్ ఇబ్రహీం, సత్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్ట

వాల్మీకిపురం, మార్చి 12 ప్రభాతవార్తః



మండలంలోని గండబోయినపల్లెలో ఆదివారం ధ్వజస్తంభం ప్రతిష్ట కలశ స్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రాత: కాల ఆరాధన, మూలమంత్ర జపాదులు, మహాస్నపనం, క్షీరాదివాసం, శిఖర, దీప స్తంభ ప్రతిష్ట, అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం, అర్చన, నైవేద్యం, మంగళహారతి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అలాగే సాయంత్రం మూల విగ్రహంకు గంధ, కుశ, పుష్ప, సయ్యదివాసములు, ఉపచారములు, వాస్తు, నవగ్రహ, దీకాల్పక, ఆదివాస హోమములు, అర్చన, నైవేద్యము వేదస్వస్తి, మంగళహారతి, కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, ఎంపీపీ అరుణమ్మ, సర్పంచి గుర్రప్ప, నాయకులు, శీనా, రాజన్న, సత్తిపండు, కష్ణ ఆంజినేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కలికిరిలో ఘనంగా వైఎస్ఆర్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కలికిరి, మార్చి 12 ప్రభాతవార్త :



కలికిరి మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో పంచాయితీ వార్డు మెంబర్ వేంపల్లి ఖాదర్‌బాషా ఆద్వర్యంలో వైసిపి పార్టీ 13వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ వేంపల్లి ఖాదర్‌బాషా కేక్‌ను ఏర్పాటు చేసి వైసిపి నాయకులచే కేక్‌ను కట్ చేయించి సంబరాలు జరుపుకొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైసిపి కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు సి.రత్నశేఖర్‌రెడ్డి, శివయోగి శివాజి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి నాగమెహిద్దిన్, మండల వైసిపి మైనార్టీ నాయకులు వేంపల్లి బావాజి, మండల సచివాలయాల కన్వీనర్ రెడ్డెప్ప, పంచాయితీ వార్డు మెంబర్ విశ్వనాథ్, గుట్టపాళ్యం సర్పంచ్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు బూత్‌లు సిద్ధం

నిమ్మనపల్లె, మార్చి 12 ప్రభాతవార్త :



నిమ్మనపల్లె మండలంలో సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు సర్వం సిద్ధం అయినట్లు ఎన్నికల అధికారులు మురళీమోహన్, ధనాంజనేయులు తెలిపారు. స్థానిక ఎంఆర్‌సి భవనలో జరగే ఎన్నికల్లో 707మంది పట్టభద్రులు, 5మంది గ్రాడియేట్లు రెండు బూతుల ద్వారా సోమవారం ఓటు హక్కును వినియోగించనున్నారు. గ్ర్యాడియేట్ బూతుల 5మంది ఓటర్లకు గానూ ప్రభుత్వం 5మందిని అధికారులను నియమించినట్లు తహశీల్దార్ మంజులు తెలిపారు.

## కనువిందు చేసిన శిల్పారామంలో శ్యాస్త్రీయ నృత్యాలు

కడప కార్పొరేషన్, మార్చి 12, ప్రభాతవార్త:




శిల్పారామంలో చిన్నారుల శాస్త్రీయ నృత్యాలు వీక్షకులను కనువిందు చేశాయి. విస్పా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో ఆదివారం కడప శిల్పారామంలోని సాంస్కృతిక కళావేదికపైన పులివెందులకు చెందిన ఎస్కె డాన్స్ అకాడమీ విద్యార్థులు పల్లె, జానపద నృత్యాలు, సినీ డాన్స్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం శిల్పారామం పరిపాలనాధికారి పి.శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కళాకారులకు శిల్పారామం చక్కటి వేదికని తెలిపారు. విద్యార్థులు చదువులతో పాటుగా నీత్యం, ఆట, పాటలలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

## బేతనీయ మందిరంలో చార్లెస్ చేతుల మీదుగా కళాకారులకు సన్మానం

కడప వైద్యవిభాగం, మార్చి 12, ప్రభాతవార్త:



తపస్కాల ఉపవాస ప్రార్థనల్లో భాగంగా ఆదివారం మండల పరిధిలోని కడపాయపల్లెలో ఉన్న బేతనియా ప్రార్థనా మందిరంలో చర్చీ పాస్టర్ కోట పాటి ఫిలిప్ ఏర్పాటు చేసిన ఉపవాస ప్రార్థన కూడికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వైఎస్ఆర్ కడప ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్ ఛైర్మన్ చీకటి చార్లెస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లోకంలో శ్రమలు పడువారు ధన్యులని అలాంటి వారే దేవునికి ఇష్టులని చీకటి చార్లెస్ అన్నారు. ప్రతి ఒక్కరూ దేవుని ద్వారా తమ అవసరతలు పొందేందుకు కుటుంబ ప్రార్థనలు చేయాలన్నారు. అనంతరం తమిళనాడుకు చెందిన దైవజనులు పాస్టర్ రాజన్ ఉప వాసం ప్రార్థన, కన్నీటి ప్రార్థనల ప్రాముఖ్యతను విశ్వాసులకు తెలిపారు. ఆధ్యాత్మిక సంగీతం అందిస్తున్న గాయకులు పాలకొండయ్య, వెంకటేష్, కీబోర్డు ప్లేయర్ నాగూరు, దానం, తబలా విజయ్‌లకు ఛైర్మన్ చీకటి చార్లెస్, రాజన్‌ల చేతులు మీదుగా ఘనంగా సన్మానం జరిగింది. చర్చిలో ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ల బాబు, ఉపాధ్యక్షుడు పెనుబాల ఓబులేసు, ప్రొద్దుటూరు పాస్టర్ ప్రేమ కుమార్, జె.ప్రసాద్, గంగాధర్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బద్వేలు అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త :



వైఎస్సార్ సీపీ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఆదివారం మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే చేతుల మీదుగా పలువురు నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా అనేక రకాలుగా సంక్షేమ పరిపాలన అందించారన్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయి కృష్ణ, స్టేట్ డైరెక్టర్లు గుర్రంపాటి సుందరరామి రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, వంకెల పోలిరెడ్డి, బిజివేముల రామసుబ్బారెడ్డి, బంగారు శీనయ్య, బూత్ కన్వీనర్ యద్దారెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే చెప్పిన మాటకు కట్టుబడిన సీఎంగా జగన్‌మోహన్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ సహకారంతో త్రాగునీరు, సాగునీరు సమస్యలు లేకుండా మరియు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో ఎంతగానో చొరవచూపడం అభినందించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెవుల వెంకటేశ్వర్లు, దుద్దుకూరు సత్యనారాయణ, బండి చెన్నయ్య, పుత్తా మహేష్, బిజ్జం రమణ, ఆవుల శ్రీనివాసులు, సింగసాని శివయ్య, సరిటాల మౌలాలి, పంగా చెన్నకృష్ణా రెడ్డి, అంబవరం వెంకటేశ్వర రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పైపులైన్ లీకేజితో వృధాగా వెలుతున్న మంచినీరు

స్పందించని జరికోణ అధికారులు


కలికిరి, మార్చి 12 ప్రభాతవార్త :



కలికిరి-కలకడ రోడ్డు మార్గంలోని పెద్దఎల్లంపల్లి బస్సుస్టాప్ వద్ద మెయిన్‌రోడ్డుకు ఆనుకొని ఉన్న జరికోణకు చెందిన పైపులైన్ మరమ్మత్తులకు గురై గత వారం రోజులుగా మంచినీరు నడిరోడ్డుపై వృధాగా వెలుతున్నాయి. అసలే వేసవి కాలం రావడం మంచినీటిపై ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో మంచినీరు వృధాగా పోతుండడంతో జరికోణ అధికారులు పనితీరుపై ప్రజలు, ప్రజాప్రతినిధులు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. కలికిరి-కలకడ రోడ్డులో నిత్యం అధికారులు ప్రయాణిస్తున్నా ఈ మంచినీటి వృధాను పట్టించుకొన్న పాపాన పోలేదు. ఇకనైనా జరికోణ ప్రాజెక్టు అధికారులు స్పందించి పైపులైన్ మరమ్మత్తులు చేయించి మంచినీరు వృధాగా పోకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## గానుగరోలు భలే..భలే

రామసముద్రం, మార్చి 12 ప్రభాతవార్త :



ప్రజల జీవన విదానంలో ప్రముఖమైన పనిముట్లు ఎన్నో ఉన్నా చిరకాలంగా గుర్తిండిపోయేవాటిలో గానుగరోలు ఒకటి. మన ముత్తాతల కాలంలో ఈ గానుగరోలు ప్రాధాన్యత సంతరించుకొంది. గానుగమానుకు కాడెద్దులు కట్టి ఈరోలులో సహజ సిద్దమైన నూనెగింజలు వేసి నూనె తీసేవారు. తలకు రాసుకొని కుంకుడు కాయలు, సీకాయ, ఆముదం, ఈ రోలు నుండే తీసేవారు. ఈ నెనెలు కల్తీలకు తావులేకుండా ఆరోగ్య కరంగా ఉండేవి. వేప,కానుగ గింజలు ఈ రోలులో వేసి నూనె తీయ్యడమేకాక వాటి చెక్కను వ్యవసాయ భూమికి ఎరువులుగా ఉపయోగించే వారు. ఈ రకమైన ఎరువులు వల్ల పంటలు అధిక దిగుబడులు రావడమేకాక పంటను చీడల నుంచి కాపాడేవి. ఈ ఎరువులను ఉపయోగించి పండించిన పంటలు ఆరోగ్యకరమైనవిగా ఉండేవి. అంతేకాక ఈ గానుగరోలులో స్వచ్చమైన వేరుశెనగ నూనె లభించేది. ఇంత ప్రాముఖ్యత కలిగిన పురాతన పనిముట్లు నేడు కనుమరుగయ్యాయి.

## పెద్దన్నస్వామి దేవరలో పాల్గొన్న టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్రకన్వీనర్

రాయచోటి రూరల్, మార్చి 12, ప్రభాతవార్త:



మండలంలోని మాధవరం గ్రామం ఇర్రివాండ్లపల్లెలో మూడు సంవత్సరాలకు ఒక సారి జరిగే పెద్దన్న స్వామి దేవర సందర్భంగా గ్రామస్థుల పిలుపు మేరకు దేవరకు విచ్చేసిన టీడీపీ బీసీ సాధికార కన్వీనర్ శివప్రసాద్ నాయుడు అలియాస్ గుట్ట బాబు పెద్దన్న స్వామిని దర్శించుకొని గ్రామస్థులు ఇచ్చిన విందుకు పాల్గొని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కసినేని విశ్వనాథ నాయుడు మనోహర్ నాయుడు, దుగ్గనపల్లి వెంకట రమణారెడ్డి, మద్దె కదిరప్ప నాయుడు, శ్రీనివాస్ నాయుడు, కల్లూరుపల్లి రమణయ్య నాయుడు, నారె బాలగంగాధర్ నాయుడు, ఇర్రి నాగార్జున నాయుడు, ఇర్రి మల్లేష్ నాయుడు, కాటినేని నాగార్జున నాయుడు, చంద్రబాబునాయుడు, కాల్వపల్లి రవి, పేయల నాగార్జున నాయుడు, మావిళ్ల హరినాథ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యువత రక్తదాతలు కావాలి

కడప వైద్యవిభాగం, మార్చి 12, ప్రభాతవార్త:



యువత రక్తదాతలు కావాలని తెదేపా చెన్నూరు మండలం అధ్యక్షులు కె.వి జయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చెన్నూరు పోలీసు స్టేషన్ వద్ద ఉన్న మైదానంలో ముస్లిం మైనార్టీ నాయకులు జహీర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో చెన్నూరు టీడీపీ నగర నాయకులు షబ్బీర్ హుసేన్, కేకేతర్ అధినేత తరీఖ్, టీడీపీ నాయకులు రాంప్రసాద్, శ్రీకాంత్, రక్తదాతలు తారక్, సుఖీనా, మన్సూర్; ఫరూక్ పాల్గొన్నారు.

## మద్యం సీసాపై రూ.100 అదనం

సిద్దవటం, మార్చి 12, ప్రభాతవార్త:

మండలంలోని ఐదు మద్యం షాపులు శనివారం సాయంత్రం నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా మూసి వేయడంతో కొందరు బెల్టు షాపుల నిర్వాహకులు ముందుగానే మద్యం కొనుగోలు చేసి గుట్టుచప్పుడు కాకుండా మద్యం సీసాపై రూ.వంద అదనంగా వసూలు చేస్తూ ఎక్సైజ్ శాఖ నియమావళిని ఉల్లంఘిస్తున్న అటు వైపు చూసే నాథుడే కరవయ్యారు. మద్యం ప్రియులు మద్యానికి బానిస కావడంతో ఎంత డబ్బు అయినా పెట్టి మద్యం సేవించడానికి వెనకాడడం లేదు. మారుమూల ప్రాంతంలో కూడా మద్యం ప్రియుల చెంతకే ఎమ్మార్పీ కంటే అదనంగా మద్యం సీసాపై రూ.వంద అదనంగా వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుంటే తప్ప ఈ అక్రమ మద్యం ఆగేటట్లు లేదని పలువురు భావిస్తున్నారు.

## గౌతం జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

బద్వేలు అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త :



పట్టణంలోని గౌతం జూనియర్ కళాశాలలో ఆదివారం వీడ్కోలు సమావేశం కళాశాల కరస్పాండెంట్ పంగా సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలువురు విద్యార్థినీ విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకునే విధంగా నిలిచాయి. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన గౌతం జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పంగా సౌజన్య లక్ష్మి, ప్రిన్సిపాల్ రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి ఇష్టంతో చదివినపుడే మంచి ఉత్తమ ఫలితాలు సాధించగలరన్నారు. చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించినపుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. సమాజంలో విద్యకు మించిన ఆస్థి మరొకటి లేదని, అదే విధంగా సమాజంలో మరింత పురోగతి చెందాలన్నా, కుటుంబంలో పేదరికం పోవాలన్నా, సఖ్యత ఉండాలన్నా చదువు ఒక్కటే మార్గం అని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతోటి ఆశయం అనుకున్న స్థానం కోసం పోటీ ప్రయత్నం చేయాలని, కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, అప్పుడే లక్ష్యాలు నెరవేర్చుకోగలరని విద్యార్థులకు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృంధం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కడప నియోజకవర్గంలోని ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు

కడప కార్పొరేషన్, మార్చి 12, ప్రభాతవార్త:

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేడు జరగనుంది. కడప నియోజకవర్గానికి సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మొత్తం ఓట్లు 2528 ఉన్నాయి. పురుషులు 1321, మహిళలు 1207 ఓటర్లు ఉన్నారు. కడప జిల్లా పరిషత్ కాంపౌండ్‌లోని డీపీఆర్సీ భవన్ ఈస్ట్ సైడ్ రూంలో 3 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. బూతు 16లో మొత్తం 768 ఓట్లు గాను పురుషులు 370 మహిళలు 378 ఓట్లు ఉన్నాయి. బూతు 17లో 1037 ఓట్లకు గాను పురుషులు 568 మహిళలు 469 ఉన్నాయి. బూతు 18లో మొత్తం ఓట్లు 723 గాను పురుషలు 383, మహిళలు 340 ఓట్లు ఉన్నాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కడప నియోజకవర్గం ఓట్లు మొత్తం 18503 ఓట్లు ఉన్నాయి. పురుషులు 10891, మహిళలు 7610 ఓట్లు ఉన్నాయి. మొత్తం 23 కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేవారు.

## అతిగా వాడకం చేటు

పొద్దున్నే నిద్ర లేపటానికి అలారమ్, ఆ తర్వాత వరుసపెట్టి మిత్రుల నుండి, వాట్సాప్ గ్రూప్‌ల నుండి గుడ్ మార్నింగ్ మెసేజ్‌లు, ఇన్‌బాక్స్‌కి వచ్చే మెయిల్స్, యాప్స్ నుంచి వచ్చే నోటిఫికేషన్లు ఇలా నిరంతరం ఏదో ఒక శబ్దం ఫోన్ నుండి వినిపిస్తూనే ఉంటుంది. అలాగే స్క్రీన్ కొద్ది క్షణాలు ఆన్ అయి దానంతట అది ఆఫ్ అవ్వతూ ఉంటుంది. మన బిజీ జీవితాలను నిర్వహించుకోవడానికి, రిలేషన్స్ మెయింటైన్ చేసుకోవడానికి ఇదంతా తప్పనిసరి అనుకుంటుండగానే వాస్తవానికి దీనివల్ల మన బ్రెయిన్ ఎంత ఇబ్బంది పడుతుందో ఎప్పుడూ ఆలోచించం. స్మార్ట్‌ఫోన్ల మీద గడిపే చాలా మంది తాము ఒకేసారి పలు పనులు చేస్తున్నట్లు భ్రాంతికి గురవ్వతూ ఉంటారు. చాలా మంది యువతలో తరచూ ఫేస్‌బుక్ చెక్ చేసుకోవడం పరోక్షంగా డిప్రెషన్‌కి కారణం అవ్వతోందని తెలుస్తోంది. అలాగే ఫేస్‌బుక్ లైక్‌లు, కామెంట్లకి అతిగా స్పందించటం, వాటి కోసం తాపత్రయపడటం కూడా మానసికమైన ఒత్తిడి పెంచుతోంది. తరచూ సెల్ఫీలు తీసుకోవడం, వాటిని అప్‌లోడ్ చేసి, వాటికి భారీ మొత్తంలో లైక్‌లు వస్తే తమతో పాటు ప్రపంచం ఉందన్న భావనా. ఎవరూ పెద్దగా పట్టించుకోకపోతే తమతో ఎవరూ లేరనే ఆత్మన్యూనత పెరిగిపోతున్నాయి. స్మార్ట్‌ఫోన్లు, సోషల్‌మీడియా విపరీతంగా వాడుతున్న వారు తమ ప్రయారిటీలు సెట్ చేసుకోవడం విషయంలో విఫలమవ్వతున్నారు. సోషల్ మీడియా ద్వారా వైరల్ అయిన ఒకటి రెండు రోజుల సెలబ్రిటీలనే ఆదర్శంగా తీసుకుంటూ దీర్ఘకాల లక్ష్యాలను విస్మరిస్తున్నారు.

# 17 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

రాయచోటి రూరల్, మార్చి 12, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 17మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వేకోడూరు, కలికిరి, కలకడ, గుర్రంకొండ, పెద్దమండెం, ఎర్రావారిపాలెం, కేవీ పల్లి, కదిరి, ఎన్.పి.కుంట తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందులో అర్హులైన 17 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి ఛైర్మన్ వైవీఆర్ స్వరూప్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చెన్నూరు అన్వర్ బాషా, కంటి వైద్యులు సురేష్‌బాబు, మహాలక్ష్మి, భార్గవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘన జీవామృతంతో మామిడిలో చీడపీడల నివారణ

లక్కిరెడ్డిపల్లె, మార్చి 12, ప్రభాతవార్త:



ఘన జీవామృతంతో మామిడిలో చీడపీడలను నివారించవచ్చని ప్రకృతి వ్యవసాయాధికారిని సరస్వతి పేర్కొన్నారు. ఆదివారం తప్పెపల్లి పంచాయతీలోని కొండవాళ్లపల్లెలో 14 ఎకరాల మామిడి తోటకు ఘన జీవామృతం తయారు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఘన జీవామృతం ద్రవ జీవామృతం మామిడిలో చీడపీడలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. మామిడిలో పూత పిందె రాలకుండా కాయ వస్తుందని ఆమె తెలిపారు. రైతు సోమశేఖర్‌రెడ్డి 14ఎకరాలలో కషాయాలు ఉపయోగిసఉ్తన్నారని ఆమె తెలిపారు. ద్రవ జీవామృతం 22 టన్నుల ద్రవ జీవామృతం 15వేల లీటర్లు తయారు చేసి మామిడి తోటలకు పిచికారి చేస్తున్నామని తెలిపారు. మా గడుడిలో కాపు నిలబడిన ద్ర జీవామృతం 3వేల లీటర్లు తయారు చేసి పిచికారి చేయాలన్నారు. ప్రతి రైతు మనకు అందుబాటులో ఉండే మన చుట్టూ పరికరాలు ఆకులను తయారు చేసుకొని ప్రకృతి ఎరువులు తయారు చేసుకొని పొలాలకు వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయాధికారులు అంజనమ్మ, చంద్రకళ రైతులు పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంద సంస్థలో ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా సేవలు అందించాలి

– వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి

రాయచోటి రూరల్, మార్చి 12, ప్రభాతవార్త:



మానవతా వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డితో పాటు వెస్ట్ గోదావరి మానవతా కేంద్ర కమిటీ సభ్యులు రాంబాబు, నాగేశ్వర్లు, అన్నమయ్య జిల్లా రాయచోటి మానవతా కేంద్ర కమిటీ సభ్యులు సహదేవరెడ్డి కొడుకు వివాహ రిసెప్షన్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాయచోటి మానవతా శాఖ అధ్యక్షులు కనపర్తి శివశంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సంచుల ఖదార్ బాషా, సెక్రటరీ రామానాయుడు, ఛైర్మన్ ఆరమాటి శివగంగిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మానందరెడ్డి, వెంకట్రామరెడ్డి (బాబు)ల ఆధ్వర్యంలో వారిని పట్టణంలోని ప్రతిభా జూనియర్ కాలేజీలో ఘనంగా సన్మానించి మానవతా మెమొంటోలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మండలం మానవతా అధ్యక్షులు ప్రసాద్ యాదవ్, రాయచోటి నియోజకవర్గం మండలాధ్యక్షులతో పాటు మానవతా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పంటసాగు విస్తీర్ణం తగ్గడం ప్రమాదకరం

– తులసిరెడ్డి

వేంపల్లె, మార్చి 12, ప్రభాతవార్త :



రాష్ట్రంలో వ్యవసాయం గిట్టుబాటు కాక పంటల సాగు విస్తీర్ణం క్రమేణా తగ్గుతుండడం ప్రమాదకరమని, ఆహార సంక్షోభానికి దారి తీస్తుందని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2022-23 రబీ సీజన్‌లో రాష్ట్రంలో 57.20లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేయాల్సి ఉండగా 46.52లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగయ్యాయన్నారు. వచ్చే బడ్జెట్‌లో వ్యవసాయ, సాగునీటి రంగాలకు బడ్జెట్ కేటాయింపులు గుణనీయంగా పెంచి ఖర్చు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి అవసరమైతే ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనాలన్నారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# కళ్యాణ వేడుకలు తీరక ముందే కన్నతండ్రి కన్నుమూత

బద్వేలు, మార్చి 12 ప్రభాతవార్త :



కన్న కూతురికి ఓ మంచి వరుణికి ఇచ్చి పెళ్లి చేసి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ప్రతి ఆడపిల్ల కన్న తండ్రి ఆరాటపడుతాడు. ఆ మేరకు శక్తివంచన లేకుండా నిర్వహిస్తారు. అయితే విధి ఏ విధంగా మనుషులతో ఆడుకుంటుందో తెలుసుకోలేము. కొన్ని సందర్భాలలో ఆనందం వచ్చినా, పట్టరాని దు:ఖం కలిగినా గుండెపోటు రావడం సహజం. ఇక్కడ ఈ కన్నతండ్రి గుండె ఆనందంతో ఆగిపోయిందని అనుకోవచ్చు. సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సిద్దవటం రోడ్‌లో నివాసం ఉండే పత్తి శ్రీరాములు (54) అనే వ్యాపారి వారి కుమార్తె కళ్యాణ వేడుకలను శనివారం అహోబిలంలో వివాహం నిర్వహించాలని నిశ్చయించుకున్నారు. శనివారం మధ్యాహ్నం బంధుమిత్రులతో కలిసి బద్వేలు నుండి అహోబిలం చేరుకొని వివాహ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం వేద మంత్రాల సాక్షిగా వివాహ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివాహం జరిగిన అనంతరం తిరిగి కుటుంబ సభ్యులతో ఆదివారం సాయంత్రం వారి బద్వేలుకు చేరి వివాహ అనంతరం నిర్వహించవలసిన వేడుకలకు సమాయత్తం అవుతుండగా సాయంత్రం 6 గంటల సమయంలో హఠాత్తుగా గుండెపోటు రావడంతో తండ్రి పత్తి శ్రీరాములు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. బంధుమిత్రులంతా కలిసి హుటాహుటిన బద్వేలులోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. మార్గ మద్యంలోనే పత్తి శ్రీరాములు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో వివాహ వేడుక కాస్తా విషాదంగా ముగిసింది. ఆనందంగా వివాహానికి హాజరైన బంధువులందరికీ విషాధ జ్ఞాపకాన్ని మిగిలిస్తూ పత్తి శ్రీరాములు ఒక్కసారిగా కన్నుమూయడంతో ఆ కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది.

# ఐఈఆర్టీ యశోధకు సన్మానం

వేంపల్లె, మార్చి 12, ప్రభాతవార్త :



వేంపల్లె ఐఈఆర్టీ యశోధను ఏపీ డఫ్ మెన్ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాదుకు చెందిన ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్ జాయింట్ డైరెక్టరు ఫజులుల్లా, నెల్లూరు ఎన్టీవీ డైరెక్టరు నిజాముద్దీన్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రంగనాథరెడ్డిలు విచ్చేశారు. స్టేట్ ఉమెన్ ధరణికుమారి మాట్లాడుతూ బధిరులు ఎందులోనూ తీసిపోరని అందరూ అన్నిరంగాల్లో ముందుకు వెళ్తూ ఎంతో ధైర్యంగా ఎదుర్కొంటున్నారన్నారు. ఆలిండియా ఏపీ ఫౌండేషన్ డెఫ్ విమెన్ ప్రెసిడెంట్ ధరణికుమారి, శ్రీలక్ష్మి, వైస్‌ఛైర్మన్ అరుణ, జనరల్ సెక్రెటరీ, ఐఈఆర్టీ యశోధ, వేంపల్లె రంగనాథ్‌రెడ్డి, రాజు, కిషోర్, ప్రెసిడెంట్ సిరాజ్‌బాషా, బాలాజిరెడ్డి, శరత్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

# వృద్ధాశ్రమంలోని వృద్ధులకు చేయూత

బద్వేలు, మార్చి 12 ప్రభాతవార్త :



పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం వృద్ధాశ్రమంలోని అనాధ వృద్ధులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బద్వేలు ఎస్ఐ జయరాములు అన్నారు. ఎస్ఐ జయరాములు తల్లి కొప్పు చంద్రమ్మ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానంతో పాటు వస్త్రాలు వితరణ చేశారు. అనంతరం సుమిత్రా నగర్‌లోని షాలోమ్ అనాధాశ్రమంలో ఉన్న చిన్న పిల్లలను అక్కున చేర్చుకొని పిల్లలకు అవసరమైన భోజన వసతితో పాటు సౌకర్యాలు కల్పించారు. తల్లిదండ్రులు ఎప్పటికీ భారం కాకుండా కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి బిడ్డపైన ఉంటుందన్నారు. బిడ్డలను ఎంతో ప్రేమతో పెంచుకునే తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ నిర్లక్ష్యం చేసి వృద్ధాశ్రమాలలో వదలడం మంచిది కాదన్నారు. ఇలాంటి ఆశ్రమాల పట్ల ప్రతి ఒక్కరూ దయా హృదయంతో చేయూతనిస్తే వారు కూడా ఇంటిలో బిడ్డలను పోగొట్టుకున్న బాధను మరిచి అనాధ అనే భావన తొలగిపోయి సంతోషంగా ఉంటారన్నారు. మనం అనుకోకుండా ఎంతో వృధా ఖర్చు చేస్తుంటామని, అందులో కొంత మేరకు అనాధలకు, అభాగ్యులకు చేయూతనివ్వడం ద్వారా వారు సంతోషంగా ఉంటారన్నారు. షాలోమ్ అనాధాశ్రమంలో 11వ బెటాలియన్‌కు చెందిన రేణుక పిల్లలకు వసతులు కల్పించారు. పిల్లలకు భోజన వసతి ఏర్పాటు చేశారు. వీరితో పాటు ఎస్ఐ జయరాములు సతీమణి హేమలత, 11వ బెటాలియన్‌లో పనిచేసిన శ్రీనివాసులు, సతీమని వనిత, కుమారుడు జతిన్ రాయ్‌లు వృద్ధాశ్రమంలో, అనాధాశ్రమంలోని వృద్ధులు,పిల్లలకు భోజన వసతి కల్పించారు.

# ఉప్పరపల్లిలో ఘర్షణ - యువకుడు మృతి

సిద్దవటం, మార్చి 12, ప్రభాతవార్త:



మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలో చెట్లు కోసిన డబ్బుల విషయంలో తలెత్తిన వివాదంలో భీమిశెట్టి నరసింహ(28) అనే వ్యక్తిపై పత్తూరు శ్రీనివాసులు మరో ఇరువురు దాడి చేయడంతో భీమిశెట్టి నరసింహకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం గాయపడిన భీమ్‌శెట్టి నరసింహాను కడప రిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిద్దవటం ఎస్సై తులసీ నాగప్రసాద్ తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన చింతకొటమ్మ తిరునాళ ఉత్సవాలు

రాయచోటి రూరల్, మార్చి 12, ప్రభాతవార్త:



సుండుపల్లి మండల పరిధిలోని చిన్నగొల్లపల్లె గ్రామ పంచాయతీ పూజారివాండ్లపల్లె వద్ద వెలసిన ప్రాచీన గ్రామ దేవత చింతకొటమ్మ తిరునాళ్ల ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తిరునాళ్ల ఉత్సవాలలో భాగంగా గత 10 రోజులుగా గ్రామ పంచాయతీలోని పలు పల్లెల్లో భక్తుల దర్శనార్థం పల్లకిలో అమ్మవారిని ఊరేగించి ఆదివారం ఆలయానికి పొంగుబాల పెట్టడం, పుట్ట పూజించుట, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే తిరునాళ్ల ఉత్సవాలలో భాగంగా రెండో రోజు సోమవారం ఉదయం పుట్ట బంగారు తెచ్చుట, పొంగు పాలు పెట్టుట, తొగట వీరక్షత్రియుల వీరగాసి విన్యాసాలు, కల్లు పోయుట, ఆశాది వారిచే అమ్మవారి కథ చెప్పడం గ్రామ ప్రజలు బోనాలు సమర్పించడం, రాత్రికి అంగరంగ వైభవంగా విద్యుత్తు దీపాలంకరణతో చెక్క భజనలతో కోలాటాల మధ్య చాందినీ బండ్లు తిప్పడంతో నిండు తిరునాళ్ల ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని ఆలయ పూజారులు, నిర్వాహకులు తెలిపారు.

# పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

దువ్వూరు, మార్చి 12, ప్రభాతవార్త:



సోమవారం జరిగే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎమ్మార్వో రమాకుమారి తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను మండలంలో 64 ఓట్లు ఉన్నాయని, పట్టభద్రుల ఎమ్మెల్సీకి 1140 ఓట్లు ఉన్నట్లు తెలిపారు. వీటికి జిల్లా పరిషత్ హైస్కూల్లో వేర్వేరుగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు జరుగుతుందన్నారు. ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ఆదివారం మైదుకూరు రూరల్ సీఐ నరేంద్రరెడ్డి, డిప్యూటీ తహసీల్దారు షఫీ, ఇతర అధికారులు పరిశీలించారు.

# ఎస్‌డబ్ల్యుపిసి షెడ్డును తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి

చిన్నమండెం, మార్చి 12, ప్రభాతవార్త:



జిల్లా పంచాయతి అధికారి ధనలక్ష్మి ఆదివారం వండాడి గ్రామ పంచాయతి షెడ్డును తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వండాడి గ్రామ పంచాయతి నందు జరుగుచున్న స్వమిత్వ సర్వే మాప్స్ పరిశీలించి సర్వే త్వరగా పూర్తి చేయాలని దానికి సంబంధించి గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డీ శ్రీనివాసులు, పంచాయతీ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో యూనియన్‌చే చలివేంద్రం ప్రారంభం

రైల్వేకోడూరు రూరల్, మార్చి 12 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్‌ఎస్ రోడ్డు నందు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని బుడుగుంటపల్లె మాజీ సర్పంచ్ బత్తిన గంగయ్యయాదవ్, ఎస్ఐ మోహన్‌కుమార్‌గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆటో యూనియన్ చక్కటి చలివేంద్రాన్ని ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. రైల్వేకోడూరు పట్టణంలో మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేస్తే వేసవికి ఎంతో ఉపశమనం కలిగిస్తాయని వారు అన్నారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు ఆటో యూనియన్ సంఘం, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 13వ వైసిపి ఆవిర్భావ దినోత్సవం

రైల్వేకోడూరు రూరల్, మార్చి 12 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని వైసిపి కార్యాలయం నందు ఆదివారం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా 13వ వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి పార్టీ ప్రారంభించి 13 సంవత్సరాలు పూర్తి కావడం, అందులో ఎంతోమందికి ఎన్నో పథకాలు రాష్ట్ర ప్రజలకు అంకితం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధన్యజీవి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా ఆయన పార్టీని ప్రారంభించి 13 సంవత్సరాలు కావడం, అందులో భాగంగా పాదయాత్ర చేపట్టి ప్రతి కుటుంబానికి లక్షలాది రూపాయలు అందజేయడం, ప్రతి సంక్షేమ పథకం ప్రతి ఇంటికి చేరడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతనిశ్చయమని అన్నారు. ఎన్నికల్లో ఎన్ని హామీలు ఇచ్చారో చెప్పినవాటికి కంటే చెప్పనవి కూడా ఇచ్చి ప్రజా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి 5 కోట్ల ప్రజలకు అంకితభావంగా పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, పండేటి జనార్ధన్‌రాజు, సుధాకర్‌రాజు, రమేష్, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, ఆనాల కవిత, ఆనాల చెంగల్‌రెడ్డి, గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, దార్ల చంద్రశేఖర్, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్ కంద్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, అన్వర్‌బాషా, కరిముల్లా, బిసి సెల్ నాయకులు బత్తల సుబ్రమణ్యం, మల్లు క్రిష్ణారెడ్డి, సిద్ధయ్య, భుజంగేశ్వర దేవాలయ ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు, యోగానంద్,సిసి చలపతి, రమణారెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన గంగమ్మ జాతర

లక్కిరెడ్డిపల్లె, మార్చి 12, ప్రభాతవార్త:



మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ జాతర ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. ప్రతి ఏటా జాతర ముగిసిన మొదటి ఆదివారం భక్తులు వేల సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. ఈ ఆదివారం దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు చెల్లించారు. ఆలయ ఛైర్మన్ సామాల నరసింహారెడ్డి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలవ పందిళ్లు తాగునీరు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ వరప్రసాద్ ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేశారు. ఉదయం సాయంత్రం వరకు జాతర భక్తులతో కిటకిటలాడింది.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న తహశీల్దార్ వైఎస్. సత్యానందం

మండలి ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి – 771 మంది ఓటర్లు


రామాపురం, మార్చి 12ప్రభాతవార్త:



పశ్చిమ రాయలసీమ శాసన మండలి శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజక వర్గాలకు సోమవారం జరగనున్న ఎన్నికల పోలింగ్ కోసం అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేస్తామని మండల ఎన్నికల అధికారి, తహశీల్దార్ వైఎస్. సత్యానందం అన్నారు. రామాపుర ం మండల కేంద్రంలోని ఆర్సీఎం చర్చి స్కూల్ నందు రెండు పోలింగ్ కేంద్రాలలో ఆదివారం ఉదయం నుంచి తహశీల్దార్ వైఎస్. సత్యానంద తమ సిబ్బందితో ఏర్పాట్లు చేశారు. మహిళలు, పురుషులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి రెండు పోలింగ్ కేంద్రాలలో వేర్వేరుగా క్యూలైన్‌లు సిద్ధం చేశారు. అక్కడ పోలింగ్‌కు కావలసిన సౌకర్యాలు సిద్ధం చేశారు. పోలింగ్ సిబ్బంది ఆదివారం మధ్యాహ్నానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకుని సోమవారం జరిగే పోలింగ్‌కు తమ సామాగ్రిని సిద్దం చేసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామాపురం ఎస్ఐ కొండారెడ్డి, ఏఎస్ఐలు శర్మ పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి : టీడీపీ

కడప వైద్యవిభాగం, మార్చి 12, ప్రభాతవార్త:



వైసీపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్పడుతున్న అక్రమాలను అరాచకాలను అరికట్టాలని రిటర్నింగ్ ఆఫీసర్‌కు టీడీపీ కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, జిల్లా ప్రదాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, నగర అధ్యక్షుడు శివకొండారెడ్డిలు ఆదివారం వినతిపత్రం ఇచ్చారు. 22వ డివిజన్ మరియు 45వ డివిజన్‌లో డబ్బులు పంచుతున్న ఫొటోలను ఇచ్చి వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌ఓను కోరారు. వైసీపీ తన అధికార బలంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాల ద్వారా తమ అభ్యర్థులను గెలిపించడం కోసం సచివాలయ ఉద్యోగులు మరియు వాలంటరీల ద్వారా విచ్చలవిడిగా ఓట్లకు డబ్బులు పంపిణీ చేస్తున్నదని తెలిపా రు. ప్రశాంత వాతావరణంలో జరగాల్సిన ఎన్నికలను వైసీపీ అరాచకవాదులు ధన, బలం ప్రలోభాలతో ఓటర్లను మభ్యపెడుతు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే దీన్ని ఆరికట్టాలల్సిన అధికారులు చేతులెత్తేశారని ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఎన్నికల రోజున పెద్దఎత్తున దొంగ ఓట్లు వేపించాలని కుట్రకు వైసీపీ అరాచక వాదులు పథకం వేశారని రిటర్నింగ్ అధికారి మరియు పోలీసు వ్యవస్థ నేడు ఎన్నికల్లో ఎలాంటి భౌతిక హింస, దొంగ ఓట్లు వేయకుండా అరికట్టాలని కోరారు. ఓటర్ల సైతం విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలన్నారు.కార్యక్రమంలో లాయర్ శివశంకర్‌రెడ్డి, 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య పాల్గొన్నారు.

# రాయచోటిలో ఘనంగా వైసిపి ఆవిర్భావదినోత్సవ వేడుకలు

రాయచోటి, మార్చి 12 ప్రభాతవార్త



రాయచోటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలనువైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పార్టీ జెండా ఎగురవేశారు.కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ఒకడితో మొదలైన పార్టీ నేడు కోట్లాదిమంది ప్రజల ఆశీస్సులతో అతి పెద్ద పార్టీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. మహానేత వైఎస్ఆర్ ఆశయ సాధనే ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, జెడ్‌పిటిసి వెంకటేశ్వర రెడ్డి,మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వ ర్లు, మండల బిసి నాయకులు పల్లపు రమేష్,మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్,వ్యవసాయ జిల్లా సలహా మండలి సభ్యుడు దిన్నెపాడు రవిరాజు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ భాస్కర్, కొలిమి ఛాన్ బాష,ఆసీఫ్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్, ఎస్‌పి ఎస్ రిజ్వాన్,కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,జానం రవీంద్ర యాదవ్ గౌస్ ఖాన్,షబ్బీర్, అల్తాఫ్, రియాజ్, అన్నా సలీం, రియాజుర్ రెహమాన్, అజ్మతుల్లా, కోఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి,ఆసీఫ్ అలీఖాన్, ఖాదర్ వలీ పాల్గొన్నారు.

# పేదల కోసమే ఆవిర్భవించిన పార్టీ వైఎస్ఆర్‌సిపి

చెవ్వు శ్రీనివాసులరెడ్డి

చిట్వేలి, మార్చి 12 ప్రభాతవార్త



13 సంవత్సరాల క్రితం పేదల అభ్యున్నతి కోసం వైఎస్ఆర్‌సిపిని ఏర్పాటు చేసి పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. 12 వసంతాలు పూర్తి చేసుకొని 13వ వసంతలోకి అడుగిడుతున్న సందర్భంగా మాజీ సర్పంచ్ చౌడవరం రఘురామిరెడ్డి ఎస్టేట్‌లో ఆదివారం వైసిపి నాయకులు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి పరస్పరం ఒకరినొకరు తినిపించుకొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చౌడవరం ఉమామహేశ్వర్‌ఎడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, రమణారెడ్డి, మేక జయరామిరెడ్డి, దేవరాజు, మోచర్ల నరసింహా, గాడి ఇంతియాజ్, నాగిరెడ్డి, మంద నాగేశ్వర, సర్పంచ్‌లు ఈశ్వరయ్య, పద్మాకర్, రాముడు, ఎం.కనకరాజు, హజరత్, నవీన్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజంపేటలో ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాజంపేట అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త



రాజంపేటలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మేడా భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, వైకాపా నియోజకవర్గనేత ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, చెప్పాఎల్లారెడ్డి, పిసి యోగీశ్వర్‌రెడ్డి, ఒంటిమిట్ట ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి, ఆర్‌డిసి డైరెక్టర్ గుల్జార్‌బాషా, మున్సిపల్ కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్, చప్పిడి రఘురామిరెడ్డి, నవీన్‌కుమార్, వడ్డె రమణ, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, విశ్వనాథ్‌రెడ్డి, విశ్వనాథ్‌రాజు, సత్యాల రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లూథరన్ చర్చి నందు వృద్ధ మహిళలకు సన్మానం

రైల్వేకోడూరు రూరల్, మార్చి 12 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని టోల్‌గేటు వద్ద ఉన్న ఎస్ఎఎల్‌సి చర్చి నందు దాదాపు 50 మంది వృద్ధ మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని ఫాస్టర్ పి.ప్రభాకర్, ఛైర్మన్ కన్నా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘస్థులు భాను, తిప్పన సాల్మన్, భాస్కర్, రాజరత్నంలు పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని సంఘస్థులు అన్నారు. గత వారంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చర్చినందు ఈ వారం వారిని సన్మానించినట్లు సంఘస్థులు పేర్కొన్నారు. సంఘ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి వయస్సులో పెద్దవారైన మహిళలను సన్మానిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# ఎమ్మెలల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 12, ప్రభాతవార్త:



రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు రెవెన్యూ సిబ్బంది ఆదివారం స్థానిక జడ్పీ బాలల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఓటు 43 గ్రాడ్యుయేట్ ఓట్లు 748 మంది ఉన్నారు. సోమవారం తమ ఓటును ఉపయోగించుకోవచ్చు అని తహసీల్దారు నరసింహులు తెలిపారు. క్యూలైన్లు మంచీనీరు, తూఉ లెవెల్ ఏర్పాటు చేశామన్నారు. రెండు పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ రెండు కేంద్రాలకు స్థానిక పోలీసులతో పాటు పది మంది స్పెషల్ మొబైల్ టీం ఉంటుందని ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలతో పాటు పది మంది స్పెషల్ మొబైల్ టీం ఉంటుందని ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వవెంటనే అరెస్టు చేస్తామని సీఐ తెలిపారు. ఏది ఏమైనా సాయంత్రం వరకు పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలని ప్రజలను కోరారు.